**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం





దసరా సందర్భంగా శనివారం
మా కార్యాలయాలకు సెలవు.
కావున ఆదివారం (13-10-24)
సంచిక వెలువడదు.
పునర్దర్శనం సోమవారం.
- ఎడిటర్


సంపుటి: 03 | సంచిక : 76 | శనివారం, అక్టోబర్ 12, 2024 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2


## విద్యాశాఖ.. సమూల ప్రక్షాళన

అందుకే ఆ శాఖను నా వద్దే పెట్టుకున్నా
కేసీఆర్ హయాంలో 5 వేల స్కూళ్ల మూత: సీఎం
కొందుర్గులో సమీకృత గురుకులానికి శంకుస్థాపన
రాష్ట్ర వ్యాప్తంగా 28 చోట్ల ఒకే రోజు భూమి పూజ
ప్రతి విద్యార్థికీ నాణ్యమైన విద్య: సీఎం రేవంత్
కొందుర్గులో సమీకృత గురుకులానికి శంకుస్థాపన





## యుద్ధం.. పరిష్కారం కాదు!

**యురేషియా, పశ్చిమాసియాల్లో**
**తక్షణమే శాంతిస్థాపన జరగాలి: మోదీ**
**లావోస్ సదస్సులో ప్రధాని పిలుపు**

వీయెంటీయాన్ (లావోస్), అక్టోబరు 11: యురేషియా, పశ్చిమాసియా ప్రాంతాల్లో యుద్ధాల వల్ల వర్ధమాన దేశాలే తీవ్రంగా ప్రభావితమవుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. యుద్ధాలతో సమస్యలకు పరిష్కారం కనుక్కోలేమని స్పష్టం చేశారు. ఆ రెండు ప్రాంతాల్లో వీలైనంత త్వరగా శాంతిసుస్థిరతలను పునరుద్ధరించాలని పిలుపిచ్చారు. లావోస్ పర్యటనలో ఉన్న ఆయన శుక్రవారమిక్కడ 19వ తూర్పు ఆసియా సదస్సులో ప్రసంగించారు. తాను బుద్ధభూమి నుంచి వచ్చానని, ఇది యుద్ధాల శకం కాదని తాను పదే పదే చెబుతున్నానని గుర్తుచేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా పెద్దన్న ధోరణి పెరుగుతున్న నేపథ్యంలో.. ఈ ప్రాంతం స్వేచ్ఛాయుత,



(మిగతా 2వ పేజీలో)


## త్రీడీ ఎనర్జీ

డెమోక్రటైజేషన్..డీసెంట్రలైజేషన్.. డైనమిక్ క్లీన్ ఎనర్జీ పాలసీకి చంద్రబాబు నిర్దేశాలు
పారిశ్రామికవేత్తలకు వేగంగా అనుమతులు
ఇతర రాష్ట్రాలకంటే మెరుగైన ప్రోత్సాహకాలు
యువతకు భారీగా ఉపాధి అవసరాలు
ఇవే లక్ష్యాలుగా రాష్ట్రంలో పాలసీ అమలు

అమరావతి, అక్టోబరు11 : డెమోక్రటైజేషన్ (ప్రజాస్వా మీక రణ), డీసెంట్రలైజేషన్ (వికేంద్రీకరణ), డైనమిక్ (క్రియా శీల).. అనే మూడు డీలు కలిగిన 'క్లీన్‌ఎనర్జీ' విధానాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. "పారిశ్రామికవేత్తలకు వేగంగా అనుమ తులు... సంప్రదాయేతర ఇంధనరంగంలోని ఉత్పత్తిసంస్థలకు ఇతర రాష్ట్రాలకంటే మెరుగైన ప్రోత్సాహకాలు...యువతకు భారీగా ఉపాధే లక్ష్యంగా ఈ పాలసీ ఉండాలని ఇంధన శాఖకు ముఖ్య మంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం ఉండవల్లి లోని తన నివాసంలో ఆయన క్లీన్ ఎనర్జీ పాలసీపై సమీక్ష నిర్వ హించారు. ఈ పాలసీని వచ్చే కేబినెట్ సమావేశంలో ప్రవేశపె ట్టేందుకు చంద్రబాబు లైన్ క్లియర్ చేశారు. విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు, ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధానాలన్నింటికంటే


(మిగతా 2వ పేజీలో)



### దమ్ముంటే.. 'మూసీ దర్బార్' పెట్టాలి

నిర్వాసితులతో మాట్లాడి.. ఒప్పించాలి
డీపీఆర్ లేకుండా ఇళ్ల కూల్చివేతలా..?
మీడియాతో కిషన్ రెడ్డి చిట్‌చాట్


2లో


### కాకినాడ డీఎఫ్‌వోపై పవన్ సీరియస్



తన పేరు, పేషీ పేరు వాడారని ఫిర్యాదులు
విచారణకు ఆదేశించిన డిప్యూటీ సీఎం


2లో


### తెలంగాణకు కేంద్రం మొండిచేయి : హరీశ్‌రావు




2లో





2లో


### మహారథంపై మహామూర్తి

భారీ భక్తజన సందోహం మధ్యన మహారథంపై
ఊరేగుతున్న శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి
అశ్వ వాహనంపై కల్కిగా..
నేటి చక్రస్నానంతో బ్రహ్మోత్సవాలు పూర్తి




2లో


### 7 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లే వాళ్లం

ఆ పరిస్థితి నేటి తరానికి రావొద్దనే సమీకృత గురుకులాలు
లక్ష్మీపురం సభలో భట్టి విక్రమార్క భావోద్వేగం
యువతను నంబర్-1గా తీర్చిదిద్దుతాం: తుమ్మల
విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట: పొంగులేటి
కేసీఆర్‌కు మళ్లీ అధికారం... కల్లే: కోమటిరెడ్డి



# విద్యాశాఖ.. సమూల ప్రక్షాళన

విద్యాశాఖను సమూల ప్రక్షాళన చేస్తున్నామని, అందుకే ఆ శాఖను తన వద్దే పెట్టుకున్నానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగానే టీచర్ల పదోన్నతులు, బదిలీల పక్రియ పూర్తి చేసి ప్రభుత్వంపై నమ్మకం కలిగించామన్నారు. పేదలకు విద్యను చేరువ చేయాలన్న సదుద్దేశంతో యంగ్ ఇండియా సమీకృత గురకులాలు ఏర్పాటు చేస్తున్నామని, రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యమని వెల్లడించారు. 1972లో పీవీ నర్సింహారావు దార్శనిక ఆలోచనతో రెసిడెన్షియల్ స్కూల్ విధానాన్ని తీసుకొచ్చారని, అలాంటి స్కూల్‌లో చదువుకొనే బుర్రా వెంకటేశం వంటి వారు ఐఏఎస్ స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంతోపాటు నాణ్యమైన విద్య, వైద్యం అందిస్తామని ఎన్నికలకు ముందు మాట ఇచ్చామని, ఆ దిశగా ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నామని చెప్పారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని కొందుర్గులో రూ.125కోట్లతో 25 ఎకరాల్లో నిర్మించనున్న యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 28 నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాలకు శంకుస్థాపనలు చేయగా.. మిగతా చోట్ల మంత్రులు, ఎమ్మెల్యేలు ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలో పేదలకు విద్యను దూరం చేసేందుకు కేసీఆర్ కుట్ర పన్నారని ఆరోపించారు. పదేళ్ల పాలనలో 5వేల ప్రభుత్వ స్కూళ్లను మూసివేశారని గుర్తు చేశారు. పేదలందరూ గొర్రెలు బర్రెలు, పందులు మేపుతూ చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. చదువుకునే విద్యార్థులను కూడా కులాల వారీగా విభజించారన్నారు. ఎస్టీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరు గురుకులాలు ఏర్పాటు చేసి.. ఇరుకు గదుల్లో విద్యార్థులను బంధించారని పేర్కొన్నారు. పేద విద్యార్థులు చదువుకుంటే ప్రశ్నిస్తారనే భయంతో.. వేలాది ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని ఆరోపించారు. 33 జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలను దిగమింగి పార్టీ భవనాలు కట్టుకున్నారు కానీ.. పేద పిల్లలు ఉండే హాస్టళ్లు, గురుకులాల్లో కనీస సౌకర్యాలు కల్పించలేదని దుయ్యబట్టారు. చివరకు ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలూ కల్పించలేదని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్ల మేర అప్పులు చేసిన కేసీఆర్.. పాఠశాలల్లో సదుపాయాల కోసం రూ.10వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని మండిపడ్డారు.

### సున్నా వచ్చినా.. జ్ఞానోదయం కాలేదు?

పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చినా.. బీఆర్ఎసకు జ్ఞానోదయం కాలేదని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. "బీఆర్ఎస్ వాళ్లకు జ్ఞానోదయం కాకున్నా ఫర్వాలేదు. మా మిత్రుడు మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ఏమైందో అర్థం కావడం లేదు. ఆయనంటే నాకు గౌరవం ఉంది. ఆయన ఏ రాజకీయ పార్టీలో ఉన్నా నాకు అభ్యంతరం లేదు... పేద విద్యార్థుల కోసం రూ.కోట్లు వెచ్చించి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తుంటే ఎందుకు తప్పుపడుతున్నారు? పేదలకు విద్య, వైద్యం దూరం చేసిన ఆ దొరల పక్కనే చేరి మమ్మల్ని విమర్శించడం దారుణం. కేసీఆర్ వారసులు రాజ్యాలు ఏలాలి.. వందల కోట్లు దోచుకోవాలి..పేదలు మాత్రం బర్రెలు, గొర్రెలు, పందులు కాసుకోవాలా?" అని ప్రశ్నించారు. తాము అధికారంలోకి రాగానే 90 రోజుల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని, తాజాగా 11వేలమంది టీచర్లను నియమించామని గుర్తు చేశారు. "ఎవరితోనైనా చెలగాటం ఆడవచ్చు కానీ.. టీచర్లతో చెలగాటమాడితే కష్టం. టీచర్లు ఏమీ అనరు గానీ.. పోలింగ్ బూత్‌ల్లో వారు చేయాల్సిన పని చేస్తారు" అని చలోక్తి విసిరారు.



### నేను కూడా రెసిడెన్షియల్ విద్యార్థినే

తాను కూడా రెసిడెన్షియల్ విద్యార్థినేనని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని రెసిడెన్షియల్ స్కూల్లో చదివానని గుర్తు చేసుకున్నారు. వచ్చే రెండేళ్లలో తెలంగాణ విద్యా వ్యవస్థ.. ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. తమ ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో గురుకులం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని విద్యార్థులు మణి తేజ, శృతి పేర్కొన్నారు. సభలో ఆత్మవిశ్వాసంతో మాట్లాడటం గొప్ప విషయమంటూ ఆ ఇద్దరు విద్యార్థులను సీఎం అభినందించారు. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి శనివారం తన స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొండారెడ్డిపల్లికి రానున్నారు. కుటుంబసభ్యులతో కలిసి దసరా ఉత్సవాల్లో పాల్గొననున్నారు. అలాగే, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు.

### అన్ని వర్గాలు కలిసి మెలసి ఉండేలా..

ఒక్కో సమీకృత గురుకులాన్ని 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని, రూ.125కోట్లు వెచ్చించి సకల సౌకర్యాలు కల్పిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. 2500 మంది విద్యార్థులు ఒకే చోట చదువుకునే విధంగా వీటిని నిర్మిస్తున్నామని చెప్పారు. ఇక్కడ చదువుకునే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎసలు ఇక్కడ నుంచే రావాలని తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. "ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వేర్వేరుగా గురుకులాలు ఉంటే వారి మనసుల్లో బాధ ఉంటుంది. మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నారు.. వేరుగా పెడుతున్నారనుకునే ప్రమాదం ఉంది. అందుకే చిన్నప్పటి నుంచి అందరూ కలిసి మెలిసి ఒకే చోట సోదర భావంతో ఉంటే భవిష్యత్తులో వారి మధ్య కల్మషాలు ఉండవు. అందుకే కులమతాలకు అతీతంగా పిల్లలంతా కలిసి ఉండాలనే సమీకృత గురుకులాలు తెస్తున్నాం" అని తెలిపారు.

# 7 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లే వాళ్లం

**ఆ పరిస్థితి నేటి తరానికి రావొద్దనే సమీకృత గురుకులాలు**

**లక్ష్మీపురం సభలో భట్టి విక్రమార్క భావోద్వేగం**

**యువతను నంబర్-1గా తీర్చిదిద్దుతాం: తుమ్మల**

**విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట: పొంగులేటి**

**కేసీఆర్‌కు మళ్లీ అధికారం... కల్లే: కోమటిరెడ్డి**



చిన్నతనంలో తన స్వగ్రామమైన లక్ష్మీపురం నుంచి ఏడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లి చదువుకున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. నిత్యం వాగులు, వంకలు, గుట్టలు దాటుకుంటూ వెళ్లే వాడినని గుర్తు చేసుకున్నారు. "మా అమ్మ నాకు స్నానం చేయించి, బట్టలు వేసి, తల దువ్వి పాఠశాలకు పంపించి.. తిరిగి వచ్చే వరకు నా బిడ్డ ఎట్ల వస్తాడో, ఏమైన ప్రమాదాలు జరుగుతాయో? ఏమో? అని ఆందోళన చెందేది" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. తనలాగే సీఎం రేవంత్‌రెడ్డి కూడా తన స్వగ్రామంలో సౌకర్యాలు లేక ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువుకున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితి నేటి తరం విద్యార్థులకు రాకూడదనే ఒకే సారి 28 సమీకృత గురుకులాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని లక్ష్మీపురం పరిధిలో నిర్మించనున్న సమీకృత గురుకుల భవనాలకు భట్టి విక్రమార్క భూమిపూజ చేశారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికల్లా సమీకృత గురుకులాల్లో తరగతులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. తెలంగాణ యువతను నంబర్%-%1 స్థానంలో నిలబెట్టాలన్న లక్ష్యంతో ఒకే రోజు 28 సమీకృత గురుకులాలకు శంకుస్థాపనలు చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం జింకలతండాలో సమీకృత గురుకుల భవనానికి శంకుస్థాపన చేసి, ఆయన మాట్లాడారు. ఆర్థిక ఇబ్బందులున్నా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, విద్యా వ్యవస్థను పటిష్ఠం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకుని.. తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని పిలుపునిచ్చారు. విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలం పొన్నేకల్లులో సమీకృత గురుకుల భవానినికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు 28 పాఠశాలల భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు జరుగుతున్నాయన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడే విధంగా సమీకృత గురుకుల పాఠశాలలు ఉంటాయన్నారు. పదేళ్ల పాలనలో రూ.7లక్షల కోట్లు దోచుకున్న కేసీఆర్‌ను ప్రజలు ఇకపై నమ్మరని, ఆ కుటుంబానికి అధికారం కల్లేనని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. నల్లగొండలో సమీకృత గురుకులానికి శంకుస్థాపన అనంతరం ఆయన మాట్లాడారు. మంత్రులు, ఎమ్మెల్యేల పిల్లలతో సమానంగా పేద పిల్లలకు ఈ స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందిస్తామని ప్రకటించారు. ములుగులో త్వరలో ఐటీ కంపెనీ ఏర్పాటు కానుందని మంత్రి ధనసరి సీతక్క తెలిపారు. ములుగు జిల్లాలోని ఇంచర్ల వద్ద యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు ఆమె శంకుస్థాపన చేశారు. కుల, మత, వర్గ తేడా లేకుండా ఈ గురుకులాల ద్వారా ఉచిత విద్యను అందిస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పెద్దపల్లి జిల్లా అడవిసోమన్‌పల్లిలో గురుకులానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ స్కూళ్లలో 4 నుంచి 12వ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన జరుగుతుందన్నారు. కాగా, కొడంగల్‌లో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో సమీకృత గురుకులానికి శంకుస్థాపన చేశారు.

# మహారథంపై మహామూర్తి

తిరుమల, అక్టోబరు 11 : భక్తి శ్రద్ధలతో భక్తులు తాళ్లతో లాగుతుండగా, మహారథంపై దేవేరులతో కలిసి నాలుగు మాడవీధుల్లో మలయప్పస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. శుక్రవారం ఉదయం 7 గంటలకు మొదలైన రథోత్సవం.. 9.35 గంటల వరకు సాగింది. ఇక, రాత్రి బ్రహ్మోత్సవాల్లో చివరి వాహనమైన అశ్వవాహనంపై మలయప్పస్వామి కల్కి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. చివరిదైన ఈ వాహన సేవకు భక్తులు తరలిరావడంతో గ్యాలరీలన్నీ నిండిపోయాయి. శనివారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తవుతాయి.



### తిరుమలలో చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తి

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన శనివారం జరగనున్న చక్రస్నానానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఉదయం 6 నుంచి 9 గంటల వరకు వరాహస్వామి ఆలయం వద్ద పుష్కరిణిలో శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామికి, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, ఆ తర్వాత చక్రస్నానం నిర్వహిస్తారు. దీనికోసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పుష్కరిణిలో గ్యాలరీలు, స్నానఘట్టాలు ఏర్పాటు చేశారు. భద్రతాపరంగా ఇబ్బందులు లేకుండా టీటీడీ భద్రతా సిబ్బందితో పాటు ఎస్పీఎఫ్ సిబ్బంది, ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. చక్రస్నానం పవిత్రత రోజంతా ఉంటుందని, భక్తులు సంయమనం పాటించి పుష్కరిణిలో స్నానం చేయాలని టీటీడీ కోరింది. భక్తులు దుస్తులు మార్చుకునేందుకు కూడా ఏర్పాట్లు చేశారు. ఇక, శ్రీవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించే వరాహస్వామి ఆలయ ప్రాంగణంలో 1,200 కిలోల పుష్పాలు, 10 వేల కట్‌ఫ్లవర్స్‌తో అలంకరణలు చేపట్టారు.

### తుది ఘట్టాన్నీ విజయవంతం చేద్దాం

శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో చివరి ఘట్టమైన చక్రస్నానం ఘట్టాన్నీ విజయవంతం చేద్దామని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. శనివారం ఉదయం జరగనున్న చక్రస్నానం ఏర్పాట్లపై శుక్రవారం ఆయన తిరుమలలోని బ్రహ్మోత్సవం సెల్‌లో అధికారులతో సమీక్షించారు. పుష్కరిణిలో అన్ని ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లు, పురుషులు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు తదితర ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పుణ్యస్నానాలు ఆచరించాలని సూచించారు. పుష్కరిణి సామర్థ్యం చాలా తక్కువగా ఉన్నందున క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో పోలీసులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సీవీఎస్వోను ఆదేశించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ.. పుష్కరిణిలో లోపల స్థలం పరిమితంగా ఉండటంతో భక్తుల భద్రతను దృష్టిలో పెట్టుకుని మరింత జాగ్రత్తగా పనిచేయాలన్నారు. పుష్కరిణిలో ప్రతి 20 మీటర్ల దూరానికి ఒక ఈతగాడిని, ఎన్‌డీఆర్‌ఎఫ, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితో పాటు 40 లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేసినట్టు సీవీఎస్వో శ్రీధర్ వివరించారు. జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీఈ సత్యనారాయణ, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# యుద్ధం.. పరిష్కారం కాదు!

సమ్మిళిత, ప్రగతిశీలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా దక్షిణ చైనా సముద్రంలో శాంతిభద్రతలు, సుస్థిరత నెలకొనడం యావత్ ప్రాంతానికీ మేలు చేకూరుస్తుందన్నారు. సముద్రచట్టంపై ఐక్యరాజ్యసమితి కన్వెన్షన్ (యూఎన్‌క్లోస్)కు అనుగుణంగా సముద్రతల కార్యకలాపాలు నడవాలని.. సముద్రతలం, గగనతల స్వేచ్ఛ అత్యవసరమని నొక్కిచెప్పారు. అన్ని దేశాలూ అభివృద్ధిపైనే దృష్టిపెట్టాలని.. విస్తరణవాదంపై కాదని తేల్చిచెప్పారు. ఇతర దేశాల సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రత, అంతర్జాతీయ చట్టాలను గౌరవించాలని, వాటి విదేశీ విధానాలపై ఆంక్షలు విధించరాదని స్పష్టంచేశారు. మానవతాకోణంలో చర్చలు, దౌత్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. 'విశ్వబంధు'గా భారత్ ఈ దిశగా తన బాధ్యతలు నిర్వర్తిస్తుందని హామీ ఇచ్చారు. ప్రసంగం మొదలుపెట్టేముందు.. గతనెలలో ఆగ్నేయాసియా, దక్షిణ చైనాలను అతలాకుతలం చేసిన 'టైఫూన్ యాగీ' మృతుల కుటుంబాలకు మోదీ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# త్రీడీ ఎనర్జీ

భిన్నంగా రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ పాలసీ ఉండాలని చంద్రబాబు స్పష్టంచేశారు. "రాష్ట్రంలో క్లీన్‌ఎనర్జీ రంగంలో ఏడున్నర లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించాలి. పది లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఈ లక్ష్యాలతో సౌర,పవన, సౌర%-%పవన హైబ్రిడ్, సౌర%-%హైడ్రో పంప్డ్ స్టోరేజీ జల విద్యుదుత్పత్తి, హైడ్రోజన్ విద్యుదుత్పత్తితోపాటు.. ఇథనాల్ వినియోగాన్ని కూడా ప్రోత్సహించాలి. క్లీన్ ఎనర్జీ కారిడార్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలి. దీనికోసం రాష్ట్రంలో ప్రాంతాలవారీగా సౌర, పవన విద్యుదుత్పత్తికి ఉన్న పరిస్థితులను గుర్తించాలి. క్లీన్ ఎనర్జీ తయారీ పరికరాల ఉత్పత్తిని ప్రోత్సహించేలా పాలసీని అమలుచేయాలి. ప్రస్తుతం చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్న సోలార్ ప్యానళ్లు, పవన విద్యుత్ బ్లేడ్ల తయారీ సంస్థలను రాష్ట్రంలో స్థాపించేలా చర్యలు తీసుకోవాలి. క్లీన్ ఎనర్జీ రంగంలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగావకాశాలు పెంచాలి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తంచేసే సంస్థలు ఐదేళ్లలోనే ఉత్పత్తిని ప్రారంభించాలన్న నిబంధనను .. షరతును కచ్చితంగా అమలు చేయాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. క్లీన్ ఎనర్జీపై విద్యావంతుల్లో పెద్దగా అవగాహన లేదన్న అభిప్రాయం ఉందన్నారు. "యువతను చైతన్యవంతులను చేసేందుకు న్యూ అండ్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఆర్‌డీఏపీ), స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎస్‌డీసీ) సంయుక్తంగా క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి. ప్రత్యేకంగా యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేయాలి. సంప్రదాయేతర రంగంలో పనిచేసేందుకు ముందుకు వచ్చే సంస్థలకు భూ కేటాయింపులపై రెవెన్యూ యంత్రాంగంతో సంప్రదింపులు జరపండి. ఎకరాకు యేటా రూ.31,000 చెల్లించేలా లేదా భూమిని ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టండి. ప్రభుత్వ భూములను లీజు విధానంలో రాయితీకి అందించండి. భూబదలాయింపు సమయంలో, వ్యవసాయేతర భూమిగా మార్చే సమయంలో విధించే స్టాంప్‌డ్యూటీ నుంచి ఈ సంస్థలకు మినహాయింపు ఇవ్వాలి. సోలార్ రూఫ్‌టాప్ పథకానికి ప్రాధాన్యం ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వ వాణిజ్య పన్నును రీయింబర్స్‌మెంట్ చేయాలి. సంస్థలకు నీటి సదుపాయాన్ని కల్పించాలి. ఎలక్ట్రిసిటీ డ్యూటీ నుంచి మినహాయిపు....వ్యవసాయేతర భూముల హోదా కల్పించడం .. సింగిల్ విండో క్లియరెన్సులు కల్పించడం ద్వారా క్లీన్ ఎనర్జీ ఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకోండి" అని సీఎం ఆదేశించారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి సంస్థలకు కేపిటల్ సబ్సిడీని ఇవ్వాలని సూచించారు. వాటికి భూములను సబ్సిడీ ధరలకు అందించాలని, ఉపాధి కల్పన ఆధారంగా కాస్ట్ సబ్సిడీని ఇచ్చేలా పాలసీ ఉండాలని నిర్దేశించారు. 974 కిలోమీటర్ల మేర ఉన్న సముద్ర తీర ప్రాంతాన్ని వినియోగించుకునే ప్రణాళికలు రూపొందించాలని కోరారు. కాగా, క్లీన్ ఎనర్జీ పాలసీలోని భాగస్వామ్య ప్రభుత్వ శాఖలన్నింటితోనూ సంప్రదింపులు జరిపామని ఇంధనశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి కె.విజయానంద్ తెలిపారు. సమావేశంలో సీఎంవో కార్యదర్శి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ డీఎఫ్‌వోపై పవన్ సీరియస్

అమరావతి, అక్టోబరు 11 : కాకినాడ జిల్లా అటవీ అధికారి (డీఎఫ్‌వో) డి.రవీంద్రనాథ్‌రెడ్డిపై డిప్యూటీ సీఎం, అటవీ మంత్రి పవన్‌కల్యాణ్ విచారణకు ఆదేశించారు. ఇటీవల శ్రీసత్యసాయి జిల్లా నుంచి కాకినాడకు బదిలీపై వచ్చిన రవీంద్రనాథ్‌రెడ్డి.. పవన్‌తో తనకు సన్నిహిత సంబంధాలున్నట్లు చెప్పుకొంటున్నారని.. మైనింగ్, అటవీ శాఖ రేంజర్లతో సమావేశాలు పెట్టి, మైనింగ్ వాహనాలు బయటకు వెళ్లడానికి వీల్లేదని, తాను చెప్పినప్పుడే పంపాలని హుకుం జారీ చేశారని ఆరోపణలు వచ్చాయి. ఎటువంటి ఇబ్బంది ఉన్నా.. తాను చూసుకుంటానని, డిప్యూటీ సీఎం పేషీతో, అవసరమైతే పవన్‌తో స్వయంగా మాట్లాడతానని చెప్పారంటూ ఫిర్యాదులు వచ్చాయి. ఈ విషయాలు తన దృష్టికి రావడంతో పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రవీంద్రనాథ్‌రెడ్డిపై వెంటనే విచారణ జరిపి, చర్యలు తీసుకోవాలని అటవీశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. తన పేరు, తన కార్యాలయం పేరుతో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని పవన్ హెచ్చరించారు.


# దమ్ముంటే.. 'మూసీ దర్బార్'పెట్టాలి

**నిర్వాసితులతో మాట్లాడి.. ఒప్పించాలి**

**డీపీఆర్ లేకుండా ఇళ్ల కూల్చివేతలా..?: మీడియాతో కిషన్‌రెడ్డి**

హైదరాబాద్, అక్టోబరు 11 : సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే మూసీ నిర్వాసితులతో దర్బార్ నిర్వహించి.. వారిని తరలించేందుకు ఒప్పించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సవాల్ చేశారు. నిర్వాసితులతో సీఎం సమావేశం నిర్వహిస్తే, చర్చించేందుకు తాను కూడా వస్తానని అన్నారు. మూసీ సుందరీకరణ వెనక రేవంత్ ప్లాన్ వేరే ఉందని విమర్శించారు. మూసీ సుందరీకరణకు సంబంధించి సమగ్ర కార్యాచరణ వెల్లడించకుండా, పేదల ఇళ్లను కూల్చివేయడం సరికాదన్నారు. 'ఈ ప్రాజెక్టుకు నిధులెక్కడివి..? పనులు ఎలా చేస్తారు..? హైదరాబాద్ మురుగునీటి వ్యవస్థకు పరిష్కారం ఎలా..?' వంటివి చెప్పకుండా పేదల ఇళ్లను కూల్చితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. చెరువులు, నాలాల పరిరక్షణే హైడ్రా లక్ష్యమైతే.. పేదల ఇళ్లను కూల్చివేసే ముందు మూసీ మధ్యలో కట్టిన ఎంజీ బస్ స్టేషన్, మెట్రో స్టేషన్‌ను కూల్చివేయాలని సవాల్ చేశారు.

# తెలంగాణకు కేంద్రం మొండిచేయి: హరీశ్‌రావు



హైదరాబాద్, అక్టోబరు 11 : గోదావరి పుష్కరాలకు నిధులు ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మొండిచేయి చూపిందని మాజీమంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. పుష్కరాల కోసం ఆంధ్రప్రదేశ్‌కు రూ.100కోట్లు ఇచ్చి తెలంగాణకు మాత్రం గుండుసున్నా చుట్టారని ఆయన ఎక్స్ వేదికగా ఆరోపించారు. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా, ఒక్క రూపాయి కూడా సాధించలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణకు హక్కుగా రావాల్సిన నిధులను రాబట్టడంలో బీజేపీ, కాంగ్రెస్ పూర్తిగా విఫలమయ్యాయన్నారు. లోక్‌సభలో బీఆర్‌ఎస్ ఎంపీలు ఉంటే, తెలంగాణకు అన్యాయం జరిగేది కాదన్నారు. కేంద్ర బడ్జెట్లోనూ రాష్ట్రానికి సున్నా కేటాయింపులు చేసిన కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు అడిషనల్ గ్రాంట్ కింద రూ.15,000 కోట్లు ఇచ్చారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చారని బాధలేదని, తెలంగాణకు అన్యాయం జరుగుతోందనేదే తమ ఆవేదన అని తెలిపారు.



## పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్ వెంకటేష్ ముదిరాజ్

జనసముద్రం న్యూస్, అక్టోబర్ 11 శేరిలింగంపల్లి.

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీలో జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు దసరా పండుగ సందర్భంగా వారికి చీరలు కానుకగా ఇచ్చిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్ వెంకటేష్ ముదిరాజ్ ఈ సందర్భంగా నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీ ప్రాంతాలను అనునిత్యం శుభ్రంగా ఉండడానికి కష్టపడుతున్న పరిశుద్ధ కార్మికులకు అండగా ఉంటూ వారికి దసరా పండుగకు చిరు కానుక ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు

## ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలకు విజయ దశమి(దసరా) శుభాకాంక్షలు



జనసముద్రంఅక్టోబర్11

బ్యూరో చీఫ్ టిజి ఎపీ దుర్గామాత శుభాశీస్సులతో మీరు మీ కుటుంబ సభ్యులు ఉభయ తెలుగు రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని కోరుతూ" గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మవిజయ దశిమి (దసరా) శుభాకాంక్షలు తెలియజేశారు. గాయత్రి మాత సుభాషిస్తులతో రెండుతెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

దామరచర్ల మండలం.అక్టోబర్11.(జనసముద్రం న్యూస్): మండల పరిధిలోని వాడపల్లి గ్రామంలో అరవింద విద్యాలయం పాఠశాల 2002-2003 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు,తాము చదువుకున్న రోజులను గుర్తుచేసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు,అనంతరం అప్పటి ఉపాధ్యా యులను ఘనంగా శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందచేశారు.ఇట్టి కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మి నారాయణ,ఉపాధ్యాయులు రామ లింగయ్య, నగేష్ ,వెంకన్న ,శ్రీరాములు, సైదా,లక్ష్మి, ధనలక్ష్మి, విద్యార్థులు శిలార్ వలి ,వెంకటేశ్వర్లు, గురుమూర్తి, కల్పన ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలో నే దివ్యాంగుల అభ్యున్నతి

### కాంగ్రెస్ అవినీతి ఆరోపణలు ఖండిస్తున్నాం

### చేతనైతే దివ్యాంగుల హక్కులు పూర్తిస్థాయిలో అమలు చేయండి

### మేకల అశోక్ కుమార్ ముదిరాజ్



శేరిలింగంపల్లి, అక్టోబర్ 11 జన సముద్రం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే దివ్యాంగుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను చేశారని అలాంటి ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేయడాన్ని త్రీవంగా ఖండిస్తున్నామని తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో వికలాంగుల సంక్షేమ శాఖలో భారీ అవినీతి జరిగిందని శాఖతో సంబంధం లేని హరీష్ రావు పై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ చైర్మన్ వాసుదేవా రెడ్డిలపై ఆరోపణలు చేయడం సరికాదని మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి నాటి కెసిఆర్ ప్రభుత్వం ఎంతగానో కృషి చేసిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో రూ. 500 గా ఉన్న సామాజిక పింఛన్ ప్రత్యేక రాష్ట్రంలో తొలుత రూ.1500,తర్వాత రూ.3,016 మూడోసారి 4,000 కు పెంచారని గుర్తు చేశారు. విద్యాలో ప్రతిభవంతులైన దివ్యాంగ విద్యార్థులకు వికలాంగుల సంక్షేమ శాఖ ద్వారా ప్రీ మెట్రిక్,పోస్ట్ మెట్రిక్ ఉపకర వేతనాలు అందించారని పేర్కొన్నారు. అంధ బాలికల కోసం ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఆశ్రమ పాఠశాలలు నిర్వహించారని బుద్ధిమాంద్యం గల విద్యార్థులకు ఉపకార వేతనాలు ప్రత్యేక పాఠశాలల్లో విద్య ఏటా రూ. 1,000 చొప్పున అందించారని తెలిపారు. స్వయం ఉపాధి కోసం 50 శాతం సబ్సిడీ రుణాలు,వాహనానికి రూ.30 వేల సబ్సిడీ ఉచితంగా ల్యాప్ టాప్ ఉపకరణాలు దివ్యాంగ విద్యార్థులకు ఉపకరవేతనాలు అందించారని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 25 శాతం సబ్సిడీతో ఉపకరణాలు అందిస్తే..కెసిఆర్ ప్రభుత్వం వచ్చాక వికలాంగుల సంక్షేమ శాఖబడ్జెట్ రూ. 20 కోట్ల నుంచి రూ. 83 కోట్లకు పెంచారని తెలిపారు.సీఎం నుంచి మంత్రులు ఎమ్మెల్యేలు చివరికి కార్పొరేషన్ చైర్మన్లుచేస్తున్న అనవసర ఆరోపణలు సరికాదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేతనైతే దివ్యాంగుల హక్కు చట్టం 2016 పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే మంచి పథకాలు అమలు చేసి చూపించాలని తెలిపారు.

### రాష్ట్ర ప్రజలకు మరియు మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ తెలంగాణకు దసరా ఒక ప్రత్యేకమైన వేడుక అని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదనే స్ఫూర్తితో, చెడు మీద మంచి విజయానికి సంకేతంగా విజయ దశమిని జరుపుకుంటారని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆయురా రోగ్యా లు, సిరి సంపదలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజల ందరి కి దసరా పండుగ శు భాకాంక్షలు తెలియజేసారు.

## ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా లక్ష్మీపురం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం



జనసముద్రం న్యూస్ ప్రతినిధి బోనకల్ 11,

నేను ప్రభుత్వ బడిలోనే చదివాను.., ఆ ఇబ్బందులు ఏంటో నాకు తెలుసు. ప్రజల కోసం ప్రాణాలర్పించిన మహనీయుల ఆశయాలు, ఆలోచనలను అమలు చేస్తాం రాష్ట్ర అభివృద్ధిలో నా పాత్రతో పాటు ఓటు వేసిన మధిర ప్రజలకు వాటా ఉంది. లక్ష్మీపురంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు లక్ష్మీపురంలో వేదిక పైకి ఆహ్వానించి మాట్లాడించి ప్రతిపక్షాలకు అరుదైన గౌరవం ఇచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఅంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించడానికి ప్రజా ప్రభుత్వం లక్ష్మీపురం గ్రామంలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. లక్ష్మీపురం గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి ముందే పరిసర గ్రామాలు, ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు రావడానికి వీలుగా రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. రూ. 6.20 కోట్ల రూపాయలతో పాతర్లపాడు నుంచి వయా గోవిందపురం మీదుగా లక్ష్మీపురం వరకు, 6.80 కోట్ల రూపాయలతో రేపల్లెవాడ నుంచి లక్ష్మీపురం గ్రామం వరకు రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించడంతో పాటు అనేక సామాజిక రుగ్మతలపై పోరాటం చేసిన లక్ష్మీపురం పరిసర గ్రామాల ప్రజలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలన్న సంకల్పంతో ఇక్కడ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేసిన్నట్లు వివరించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రాణాలకు తెగించి రజాకారులతో పోరాడి ప్రాణాలను అర్పించిన ఆనాటి మహనీయుల త్యాగాలను వృధా పోనివ్వమని వారి ఆశలు ఆకాంక్షలు ఆలోచనలను ప్రజాస్వామిక తెలంగాణలో అమలు చేస్తామని అన్నారు. విశాలాంధ్రలో ప్రజారాజ్యం అన్న ఉద్యమం విజయవంతం కావడానికి కూడా మధిర గడ్డనే తోడ్పాటును అందించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనేక చారిత్రాత్మక పోరాటాలు త్యాగాలకు నెలవైన మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని వివరించారు. మధిర ప్రజలు ఓట్లు వేసి ఆశీర్వదించి పంపడం వల్లనే రాష్ట్ర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మేలు చేసే ఆలోచనలు చేసి అమలు చేస్తున్న దానిలో నాతో పాటు మధిర నియోజకవర్గ పౌరులకు ప్రతి ఒక్కరికి వాటా ఉందన్నారు. సర్కార్ బడిలోనే చదివా ..ఆ ఇబ్బందులు ఏంటో నాకు తెలుసు లక్ష్మీపురం లో ఉండే నేను చదువుకోడానికి మూడో తరగతి నుంచి దగ్గర్లో ఉన్న వైరాకు ఏడు కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్లేవాడినని తన అనుభవాన్ని పంచుకున్నారు. ఒకటో తరగతి నుంచి 5వ తరగతి వరకు సింగల్ టీచర్, అన్ని తరగతులకు ఆయనే పాఠాలు చెప్పేవారు. మోకాళ్ళ లోతు నీళ్లు, గుట్టల మీదుగా నడుచుకుంటూ, రోడ్లు దాటుకుంటూ వైరా దాకా వెళ్లి చదువుకునే వాడిని.. నా బిడ్డ వాగు, రోడ్డు దాటుకుంటూ ఎట్లా బడికి పోతాడు, ఎలా తిరిగి వస్తాడు అని తల్లిదండ్రులు ఆందోళన చెందే వారు. మా అమ్మ నాకు స్నానం చేయించి, బట్టలు వేసి, తలదువ్వి చేయి పట్టుకొని నడిపించుకుంటూ వచ్చేది.. నేను బడికి వెళ్లి తిరిగి వచ్చేవరకు ఎదురుచూస్తూ ఉండేదని తన అనుభవాన్ని పంచుకున్నారు. ప్రతి తల్లి కోరికను మనసులో పెట్టుకొని ఈ పాఠశాలలకు నేను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూర్చొని డిజైన్లు చేసినట్టు తెలిపారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకున్న అనుభవాలను సైతం పంచుకున్నారని వివరించారు. తాను పుట్టిన కొండారెడ్డిపల్లి నుంచి బయటికి వచ్చి చదువుకోవడంతో ఇంతగా ఎదిగాను.. నా అంతటి నాలెడ్జి ఉన్న ఎందరో నా వయసు వారు కొండారెడ్డిపల్లి లోనే ఉండడంతో వారు ఎదగలేకపోయారని.. అలాగే అక్కడే ఉండిపోయారని సీఎం తన అనుభవాన్ని పంచుకున్న విషయాన్ని భట్టి వివరించారు. మార్పుకు విద్య కారణమని మేమిద్దరం ఆలోచించి మంత్రి మండలి లో చర్చించి.. రూపొందించిన డిజైన్లను ఖరారు చేసినట్టు వివరించారు రాష్ట్రం ప్రగతి శీలంగా ఉండాలనుకునేవారు, రాష్ట్రంలో సమూలంగా మార్పులు కోరుకునేవారు మాతో కలిసి రావాలి మన బడులు ప్రపంచంతో పోటీపడేలా తయారు చేసుకుందామని పిలుపునిచ్చారు. మధిర నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నాకు ఓటు వేసి.. గెలిపించి పంపడం ద్వారా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వంటి ఆలోచనలు చేయగలుగుతున్నాను. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయగలుగుతున్నాం.. ఈ మంచి పనుల్లో మధిర నియోజకవర్గంలోని ప్రతి పౌరునికి వాటా ఉంటుందని తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సభలో ప్రతిపక్షాలకు అరుదైన గౌరవం ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ..ఎన్నికల తర్వాత అభివృద్ధి ప్రధానమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారు బలంగా విశ్వసిస్తారు. దీనికి నిదర్శనమే శు క్రవారం మధిర నియోజకవర్గం లక్ష్మీపురం గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక పైకి ప్రతిపక్ష పార్టీల నాయకులను ఆహ్వానించి అరుదైన గౌరవం ఇచ్చారు. సిపిఐ పార్టీ నుంచి జితేందర్ రెడ్డి, సిపిఎం పార్టీ నుంచి పొన్నం వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ నుంచి ముత్తారం వెంకటి లను వేదిక పైకి ఆహ్వానించడమే కాకుండా వారితో మాట్లాడించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో వారు వ్యవహరించే హుందాతనం, గొప్పతనం గురించి సభలో మాట్లాడుకోవడం విశేషంగా వినిపించింది. ప్రజా స్వామ్య విలువలకు వారిచ్చే గౌరవం గురించి అంతా చర్చించుకున్నారు .. ప్రతిపక్ష పార్టీల నాయకుల సైతం వేదికపైకి ఆహ్వానించి గౌరవించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమీకృత గురుకులాల రూపకల్పనలో భట్టి కీలక పాత్ర: ఎంపీ రఘురాం రెడ్డి ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి విద్యా బుద్ధులు నేర్పించేందుకు ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూపకల్పనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక పాత్ర పోషించారని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి వెల్లడించారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యా విధానం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవబోతుందని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూపకల్పన చేసిందే డిప్యూటీ సీఎం భట్టి: ఎమ్మెల్యే రాందాస్ నాయక్ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రూపకల్పన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు పేదల పట్ల ఉన్న నిబద్ధతకు అద్దం పడుతుందని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. గత బిఆర్ఎస్ పాలకులు ప్రభుత్వ విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసి పేదలకు విద్యను దూరం చేసే కుట్రలు చేసిందన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పేద బడుగు బలహీన వర్గాలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయడం చారిత్రాత్మకం కానుందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా పేదలకు ఈ విద్యా సంస్థల్లో ఉచితంగా విద్యను అందించి ప్రపంచంతో పోటీ పడే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే విప్లవాత్మకమైన మార్పుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం నాంది పలికిందన్నారు.

## మన ఆడబిడ్డల ఆత్మగౌరవ పూల పండుగ ఈ బతుకమ్మ వేడుక ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్

**తెలంగాణ సంస్కృతికి ప్రతీక మరియు మన ఆడబిడ్డల ఆత్మగౌరవ పూల పండుగ ఈ బతుకమ్మ వేడుక**

**మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు.**





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 11

మహబూబాబాద్ జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని మహిళ పోలీస్ అధికారులు, సిబ్బంది, పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా పోలీసు ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులతో ఎస్పీ ఆటపాటలతో బతుకమ్మ ఆడి సంబరాలు చేశారు. బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో మహిళ పోలీస్ అధికారులు, కుటుంబ సభ్యులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పూలనే దేవుడిలా భావిస్తూ బతుకమ్మ ఉత్సవాలు జరపడం కేవలం మన రాష్ట్రంలోనే ఉందన్నారు. పండగ వాతావరణంలో తీరొక్క పూలతో కలర్ ఫుల్ గా జరుతున్న ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే పండుగ బతుకమ్మను అత్యంత వైభవంగా జరుపు కోవాల న్నారు. జిల్లా ఆడపడుచులు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ జరుపుకుంటార న్నారు. ప్రకృతితో మమేకమయ్యే పండుగ బతుకమ్మ అని కొనియాడారు. ప్రపంచంలో పూలను పూజించే సంస్కృతి తెలంగాణలో మాత్రమే ఉందన్నారు. జిల్లా ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, కష్టాలను తొలగించాలని గౌరమ్మను ప్రార్థిస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, వారి సతీమణి ప్రియాంక, మరియు అదనపు ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీ తిరుపతి రావు, ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్,జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.



### జిల్లా ప్రజలకు విజయదశమి, (దసరా) పండుగ శుభాకాంక్షలు - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 11

మహబుబాబాద్ జిల్లా ప్రజలకు విజయదశమి (దసరా) పండుగ శుభాకాంక్షలు తెలిపారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి అని, పూలను పూజించే సంస్కృతి కేవలం ఇక్కడ మాత్రమే ఉందని, భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పండుగను జరుపుకున్నారని, విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలకు వారు కోరుకున్న రంగాలలో విజయం సాధించాలని హ్లాదకరమైన వాతావరణంలో దసరా పండుగ జరుపుకోవాలని, శుక్రవారం నాడు కలెక్టర్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు.



### వైభవంగా కుంకుమ పూజ లు

జన సముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 11:

( కోహెడ ప్రసాదరావు) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం రాముల పల్లె గ్రామం లో దుర్గా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించారు. దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆశ్వీజ శుద్ధ నవమి రోజున అమ్మవారికి మహిషాసుర మర్దిని అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముత్తయిదువలు పెద్ద సంఖ్యలోపాల్గొనిసామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. బ్రహ్మ శ్రీ డా. రామక మోహన్ శర్మ పౌరోహిత్యం వహించారు. తొలత దుర్గాదేవికి షోడశ ఉపచార పూజలు, మహిషాసుర మర్దని రూపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గ్రామంలోని ప్రముఖులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ కొలువు సాధించిన వారికి ఘన సన్మానం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల వెంకటేష్ ఉపాధ్యక్షులు నూనె శేఖర్ ఆధ్వర్యంలో చొప్పదండిలో ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన పిట్టల నరేష్, పిట్టల స్రవంతి వీరిద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా డిఎస్సి ద్వార సెలెక్ట్ అయినందుకు సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గనవేనీ లచ్చయ్య పిట్టల లచ్చయ్య పిట్టల నరసయ్య పిట్టల భూమయ్య బినవేని మల్లేశం దారవేణి మల్లేశం చొప్పరి సత్తయ్య చీకట్ల వీరయ్య ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది



## నివాళులర్పించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

దామరచర్ల మండలం.అక్టోబర్ 11.(జనసముద్రం న్యూస్):

మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామంలో మిరప తోటలో పనిచేస్తున్న కూలీలు అకాల వర్షానికి చెట్టు కిందికి వెళ్లడంతో కొందరు రైతు కూలీలు పిడుగుపాటుకు గురయ్యారు,పిడుగుపాటుకి రైతు కూలీ మాలోతు హనిమి అక్కడికక్కడే మరణించడం జరిగింది,విషయం తెలుసుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి స్వగృహానికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు,అధికారులతో మాట్లాడి వారికి ఆర్థిక సహాయం అందేలా చేస్తామని హామీ ఇచ్చారు,మండల తహసిల్దార్ కి ఫోన్ చేసి బాధిత కుటుంబానికి వెంటనే నష్టపరిహారం అందేలా చేయాలని ఆదేశించారు,అనంతరం పిడుగుపాటుకు గురై గాయపడిన పలువురు రైతులను కలిసి వారితో మాట్లాడి ధైర్యం కల్పించారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ ఉన్నారు.



## చొప్పదండి పట్టణంలో రాంలీల కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):విజయదశమి సందర్భంగా చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించేందుకై భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ఉత్సవ సమితి సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా రాంలీలా ఉత్సవ సమితి కన్వీనర్ కటుకం మహేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా రాధా మనోహర్ దాస్ గారు, రామబాణం సంధించిచండానికి అల్ఫోరెస్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి విచ్చేస్తున్నట్లు అదే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కో-కన్వీనర్లు మోలుమురి రమేష్, నాయకులు దండె లింగన్న, సిరిపురం శ్రీనివాస్, దూస రాము, దండె సత్యానందం, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ, జిట్ట కుమార్, ఇప్పన పెల్లి రాజేశం, మోలుమురి రాజేశం, రొడ్డవేని రాజు, పిట్టల రఘు, బ్రహ్మణపెల్లి నాగరాజు, బొమ్మిడి రాజేందర్, గాజుల రాజు, పాకాల మహేష్ పాల్గొన్నారు.



## శ్రీ దుర్గా మాత మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 11

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 28 వార్డులో నిర్వహించినటువంటి శ్రీ దుర్గామాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం దుర్గామాత కి ప్రత్యేక పూజలు నిర్వహించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అలాగే డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతు కార్యక్రమానికి తన ఆహ్వానించినందుకు కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు అలాగే తొమ్మిది రోజులు నియమ నిబంధనలతో భక్తి శ్రద్ధలతో తొమ్మిది దేవి నవరాత్రులలో పూజా కార్యక్రమలు నిర్వహిస్తారు అదేవిధంగా స్త్రీలు గాని పురుషులు గాని దుర్గామాత మాలలు ధరించి ఆ యొక్క దేవికి తొమ్మిది రోజులు పాటు మాల ధరిస్తారు దుర్గామాత అమ్మవారు తొమ్మిది రూపాలను భక్తులకు దర్శనం ఇస్తారు అంతేకాకుండా ఈ యొక్క మహిమగల అమ్మవారి భక్తిలో నిమగ్నమై ఉంటారన్నారు ,ఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ పలు వార్డు ల నాయకులు బోల్లు రాజు,జిలుగులు భాస్కర్ యాదవ్ ,ఎడ్ల రమేష్,నిమ్మల శ్రీను,పార్టీ శ్రేణులు కార్యకర్తలు తాదిదరులు పాల్గోన్నారు.

## ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ని మరియు ఎంపీ పొరిక బలరాం ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 11

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కాచినపల్లి గ్రామపంచాయతీకి పోస్ట్ ఆఫీసు కావాలని కోరుతున్న గ్రామపంచాయతీ ప్రజల కాచినపల్లి గ్రామపంచాయతీకి పోస్ట్ ఆఫీస్ లేదు కాబట్టి పింఛను తీసుకోవాలంటే 20 కిలోమీటర్లు వెళ్లి రోజంతా అక్కడ ఉండి పింఛను తీసుకోవడం నాన అవస్థలు పడుతూ పింఛను తీసుకుంటున్నారు వికలాంగులు వృద్ధులు ఒంటరి మహిళలు పింఛన్ తీసుకోవాలంటే పెద్ద సమస్యగా ఏర్పడ్డది వర్షాకాలం వచ్చినప్పుడు మా గ్రామ పంచాయతీ నుంచి వెళ్ళే సమయంలో వాగులు పొంగి పొర్లాటంతో దారులన్నీ సంబంధాలు తెగిపోతాయి కాబట్టి తమరికి మా సమస్యలను మా బాధలను తీరుస్తారని తీర్చగలరని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో వినత పత్రం వారికి అందజేసిన కాచినపల్లి గ్రామపంచాయతీ గ్రామాల నాయకులు యువకులు కలిసి మర్యాదపూర్వకంగా అందజేయడం జరిగింది వారు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు ఎంపీ కోరిక బలరాం నాయక్ కి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయించి చేస్తానని అన్నారు మనవి చేసుకుంటూ అట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా కాచినపెల్లి గ్రామపంచాయతీకి పోస్ట్ ఆఫీస్ మంజూరు చేసి ఇవ్వగలరని గ్రామపంచాయతీ ప్రజలందరూ కోరుకుంటున్నాం, మరియు సబ్ సెంటర్ ఆరోగ్య కేంద్రం కాచినపల్లి గ్రామ పంచాయితీకి లేదు కాబట్టి దయచేసి కాచినపల్లికి సబ్ సెంటర్ లేక నానా అవస్థలు పడుతున్నాము వర్షాకాలం వచ్చినప్పుడు భారీ వర్షాల కారణంగా రోడ్లు మొత్తం పొంగిపొర్లి పోతున్నప్పుడు గర్భిణీ స్త్రీలు అటాస్తు ఆసుపత్రికి తీసుకెళ్లాలంటే రోడ్లు మునిగిపోవడంతో మరణాలు జరుగుతున్నాయి కాబట్టి మా గ్రామపంచాయతీకి సబ్ సెంటర్



ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయించి మాకు ఇవ్వాలని కోరుకుంటున్న గ్రామపంచాయతీ ప్రజలందరూ వారికి రుణపడి అన్నివేళల అండదండలుగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దృష్టికి పెద్దలకి తీసుకువెళ్లి మా బాధలు మా సమస్యలను తీర్చగలరని కోరుకుంటున్నాం పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బత్తిని రామ్మూర్తి పర్షిక రాజు గ్రామాల పెద్దలు అల్లెం సాంబశివరావు తాటి లక్ష్మీనారాయణ సురబాక సంతోష్ ఎస్ కే యూసుఫ్ తాటి ప్రసాద్ చింత ప్రవీణ్ సురభాక రాజకుమార్ బచ్చల కిరణ్ కోడెం రాజేష్ పులసం సంతోష్ తాటి కృష్ణ యువకులు తదితరులు పాల్గొన్నారు

## రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి మంత్రి పొన్నం భూమి పూజ

జన సముద్రం న్యూస్ ,కోహెడ అక్టోబర్ 11: (కోహెడ ప్రసాదరావు) హుస్నాబాద్ నియోజకవర్గమునకు కేటాయించబడిన యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలను కోహెడ మండలం తంగళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భూమి పూజ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మించ తలపెట్టిన 28 పాఠశాలల ఏర్పాటు దృష్ట్యా, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఆలోచనలతో హుస్నాబాద్ నియోజకవర్గ ముద్దుబిడ్డ, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి వలన సాధ్య మైంది.తంగళ్ళపల్లి గ్రామంలో 25 ఎకరాల ప్రభుత్వ స్థలం ఈ మేరకు సేకరించి పాఠశాల నిర్మాణానికి అనువైనదిగా అధికారులు గుర్తించారు. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతులమీదుగా, ప్రజా ప్రతినిధులు, అధికారుల కలిసి పాఠశాల నిర్మాణానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి భూమి పూజ చేపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల కేటాయింపులో హుస్నాబాద్ కు కేటాయించిన ఈ పాఠశాల మూడవ స్థానంలో ఉండటం విశేషం అని మంత్రి తెలిపారు. అతి త్వరలోనే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు .అదేవిధంగా ఈ పాఠశాల నిర్మాణ పనులు అతి త్వరలో ప్రారంభించబడి, వచ్చే విద్యా సంవత్సరం వరకు పాఠశాల విద్యార్థులకు అందుబాటులోకి వస్తుంది అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిర్మించబోయే పాఠశాలల అన్నింటికీ కలిపి మొదటి విడతగా 180 కోట్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు, ఒక్కొక్క పాఠశాలకు 25 కోట్లు ఖర్చు చేయనున్నారు అని తెలిపారు. విద్యార్థులకు కార్పొరేట్ స్థాయికి తగ్గట్లుగా మంచి విద్యాబోధన అందించాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన తెలిపారు. నాలుగవ తరగతి నుండి పన్నెండవ తరగతి వరకు అంతర్జాతీయ ప్రమాణాలకు తగ్గట్టుగా విద్యాబోధన ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పింగిలి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో ఎమ్మార్వో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.



## తుంగతుర్తి వెనుకబాటుకు కారణం కాంగ్రెస్ గెలుపు

### తాటికొండ సీతయ్య

### బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 11 జనసముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక పార్టీ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ఎప్పుడు గెలిచిన నియోజకవర్గకేంద్రమైన తుంగతుర్తి మండలాన్ని వెనుకబాటుకు గురి చేస్తుంది గతం గెలిచిన కాంగ్రెస్ పాలకులు తుంగతుర్తి లో ఏర్పాటు చేయాల్సిన మార్కెట్ వేరే ప్రాంతానికి తరలించడం జరిగింది. ఆ తరువాత కాలం లో ఏ ఒక్క రోజు కూడా ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఆలోచన చేసిన దాఖలాలు కాంగ్రెస్ పాలకులకు లేదు.. మళ్ళీ ఇప్పుడు గెలిపిస్తే అదే తీరుగా తుంగతుర్తి కేంద్రం లో నిర్మించాల్సిన ఇంటిగ్రెటెడ్ పాఠశాలను నిర్మించకుండా వేరే ప్రాంతానికి తరలించి ఇక్కడ అభివృద్ధిని అడ్డుకుంటున్నారు.ఇప్పటికైనా ప్రజలు ఆలోచించండి. బి ఆర్ ఎస్ పాలనలో తుంగతుర్తి లో మైనారిటి గురుకుల పాఠశాలఏర్పాటు.సబ్. మార్కెట్ యార్డ్ అప్ గ్రేడ్ చేసి పూర్తి మార్కెట్ చేయడం.. జాతీయ రహదారి ఏర్పాటు మరియు 100పడకల ఆసుపత్రి మంజూరు చేసి మాజీ ఎమ్మెల్యే కిశోర్ అభివృద్ధి కి తోడ్పడడం జరిగింది..తుంగతుర్తి గ్రామం లో సెంట్రల్ లైటింగ్ తో రోడ్డు వెడల్పు కార్యక్రమానికి నిధులు మంజూరి చేయించడం జరిగింది. ఆ పనిని ఇంకా ప్రస్తుత పాలకులు మొదలు చేయించడం లేక పోను అభివృద్ధి కోసం పోరాడుతున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేసి



పోలీస్ స్టేషన్ ల లో పెడుతున్నారు..ఈ విధానాన్ని ఖండిస్తున్నాం.అందుకే ప్రజలారా ఇకనైనా కళ్ళు తెరవండి మరో సారి మోసపోకండి.. అభివృద్ధి నిరోధక ప్రభుత్వపాలనను నిరసించండి. బి ఆర్ ఎస్ పార్టీని గాదరి కిశోర్ నాయకత్వాన్ని అనుసరించండి.. పార్టీని బలోపేతం చేయండి.... ఈ కార్యక్రమంలో.... జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ మండల అధికార ప్రతినిధి తునికి సాయిల్ గౌడ్ పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్ గోపగాని వెంకన్న నాగమల్లు తదితరులు పాల్గొన్నారు



## రాజోలు లో సద్దుల బతుకమ్మ కోలాహలం బహుమతులు అందజేసిన మేకల నాగన్న

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 11

మహబూబాబాద్ జిల్లా కురవి మండలం రాజోలు గ్రామంలో గురువారం పూల సంబురం అంబరాన్నంటింది. సద్దుల బతుకమ్మ సంబరాలు కోలాహలంగా కొనసాగాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చగా హరివిల్లులను తలపించాయి. బతుకమ్మలు చేతబూని ఆట పాటల మధ్య సంబరాలు జరుపుకున్నారు. ఆడపడుచులు అందంగా ముస్తాబై చూడముచ్చటగా తయారు చేసిన బతుకమ్మలను, చెరువు వద్దకు తీసుకెళ్ళి అన్నింటినీ ఓ చోట చేర్చి బతుకమ్మ...బతుకమ్మ ఉయ్యాలో... చిత్తూ చిత్తుల బొమ్మ అంటూ బతుకమ్మ పాటలతో హోరెత్తించారు.ఎటు చూసినా సందడి వాతావరణం కన్పించింది. ఊరూ.. వాడా.. చిన్నా.. పెద్దా తేడా లేకుండా వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సర్పంచ్ ఆశావహ అభ్యర్థి మేకల నాగన్న ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. బతుకమ్మ ప్రతిమలను తయారు చేయడంలో ప్రతిభ కనబరిచిన వారికి మేకల నాగన్న బహుమతులు అందజేశారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### - మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్

జన సముద్రం న్యూస్ కోహెడ అక్టోబర్ 11: (కోహెడ ప్రసాదరావు) హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ అన్నారు. హనుమకొండలోని తమ నివాసములో దుర్గ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మాజీ రాజ్యసభ సభ్యులు వొడితల లక్ష్మీకాంతరావు కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ సూక్త దుర్గాసూక్త యుక్తముగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వొడిదల సతీష్ కుమార్ మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ఉత్సవాల సందర్భంగా ప్రార్థించే కేక పూజలు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలకు పార్టీ కార్యకర్తలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

# బడుగు బలహీన వర్గాలకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో విద్యాభోదన

## తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామ్యూల్



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 11 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన లో భాగంగా కుల, మత భేదాలకి తావు లేకుండా అందరికి నాణ్యమైన విద్య ....అందరికి ఒకే చోట నాల్గవ తరగతి నుండి ఇంటర్ వరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి సహకారంతో ఉపముఖ్యమంత్రి శ్రీ బట్టి విక్రమార్క గారి ఆధ్వర్యంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ పోరాటం యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణ పనులకు ముఖ్య అతిధిగా తెలంగాణరాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య , భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సంకేపల్లి సుధీర్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్బంగాతుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం లో తిరుమలగిరి మండలం తొండ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 98 లో 18.33 ఎకరాలలో సుమారుగా 300 కోట్ల రూపాయలతో ఇంటిగ్రెటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టాపోతున్నామని ఈ నిర్మాణం రోడ్లు %ఒ% భవనాల శాఖ వారి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఈ పాఠశాలలో 2560 మంది విద్యార్థులు, 120 మంది ఉపాధ్యాయులు విద్యాభోదన చేస్తారని తెలిపారు.త్వరలో తుంగతుర్తి మండలం వెలుగుపల్లి లో ఇండస్ట్రీయల్ పార్కు ఏర్పాటు చేసి మన యువత అమెరికా వెళ్ళటం కాదు అమెరికా కంపెనీలే తుంగతుర్తికి తీసుకవచ్చి 4000 మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానని అన్నారు.తిరుమలగిరి లో గత 30 సంవత్సరాలుగా వెంటాడుతున్న జూనియర్ కాలేజీ సమస్య ను తీర్చి కాలేజీని మంజూరు చేయనైనదని , మోత్కుర్ జూనియర్ కాలేజీ కి హాస్టల్ వసతి కల్పించనానని త్వరలో బస్ డిపో మంజూరు చేపిస్తానని , 5 చెక్ డ్యామ్ లు నిర్మించి రైతులు రెండు పంటలు సాగు చేసేలాగా చూసానని , తిరుమలగిరి హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానని, పునాది కాల్వ కి ఎల్లంపల్లి నుండి నీరు తీసుకొచ్చానని ఇలా విద్య, వైద్య, నీటి పారుదల శాఖలకి సంబందించిన ఒక్కొక్క సమస్య ని పరిష్కరిస్తూ నియోజవర్గాన్ని అభివృద్ధి చేసుకుంటూ ప్రజల రుణాన్ని తీర్చుకుంటానని అన్నారు.నా జీవితంలో ఎన్నటికీ మర్చిపోలేనిది నియోజకవర్గ ప్రజలేనని ఒక్క సామాన్యుడిని అసెంబ్లీ కి పంపారని తెలిపారు.త్వరలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లులు నిర్మించాపోతున్నామని,రోడ్లు లేని మారుమూల తండలకు రోడ్లు వేపించినానని అలాగే ఎస్ ఆర్ ఎస్ పి కాలువకి 27 కిలోమీటర్లు లైనింగ్ కొరకు 650 కోట్లు మంజూరు చేపించినాని తెలిపారు. నియోజకవర్గం లో 405 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేయటం జరిగిందని తమ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని అన్నారు.



## దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.... పట్టించుకునే వారు..?: జాజుల లింగం గౌడ్

### బీసీ విదేశీ విద్యానిధి పథకానికి నిధులు విడుదల చేయాలి.

### రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి 20 లక్షలు చొప్పున

జన సముద్రం న్యూస్, మిర్యాలగూడ, అక్టోబర్ 11:

బీసీ సంక్షేమ శాఖ ఒక అనాధ శాఖగా మారిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశాలలో చదువుకునే అధిక శాతం ఉత్తీర్ణత కలిగిన బీసీ విద్యార్థులకు... రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి రూ.20 లక్షల రూలు చొప్పున విదేశీ విద్యా నిధి పథకం అమలు చేస్తుందని అది వస్తుందనే ఆశతో విద్యార్థులు విదేశాలకు చదువుకునేందుకు వెళ్లారని గత రెండు సీజన్ ల నుంచి విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారే గాని ఆ తర్వాత వారిని పట్టించుకునే నాధుడే కరువయ్యారని జాజుల లింగంగౌడ్ ధ్వజమెత్తారు. దసరా కానుకగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాత్మ జ్యోతిబాపూలే బిసి విదేశీ విద్యానిధి పథకానికి నిధుల విడుదల చేయాలని, అర్హులైన వారి జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ సంవత్సరం జనవరి,ఆగస్టు మధ్యలో ఐదు వేల మంది అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారని,నెలలు గడుస్తున్న అభ్యర్థులను ఖరారు చేయడంలో నిర్లక్షం వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, వీడియో గ్రాఫర్ రాంబాబు, యాదవ్, నక్క సుధాకర్, దోనేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని మాజీ మున్సిపల్ చైర్మన్ ఉమా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 11

మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 18వ ఆ హర్ద్ షికర్ ఖాన్ గడ్డ కాలనీలో నిర్వహించినటువంటి శ్రీ దుర్గామాత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అనంతరం దుర్గామాత కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి ఉమా మురళి నాయక్ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి నవరాత్రుల ఉత్సవాల అన్నదాన కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు ఆ కాలనీ సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారుఈ కార్యక్రమంలో పలు వార్డుల కౌన్సిలర్లు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్ సారధి కాంగ్రెస్ పార్టీ పట్టణ పలు వార్డు ల నాయకులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు తాదిదరులు పాల్గోన్నారు...

## విజయదశమి అంటేనే విజయం. జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు,

### - మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్, గౌతమ్.



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జనసముద్రం న్యూస్ 11: జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ దసరా (విజయ దశమి) పండగ సందర్భంగా విజయానికి ప్రతీకగా నిలుస్తుంది అని తెలిపినారు. దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని తొ మ్మిది రోజుల పాటు దుర్గామాతను వివిధ అలంకరణలతో అలం కరించి , అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని, అనంతరం విజయదశమి (దసరా) పండగను జరుపుకోవడం ఎంతో శుభపరిణామమని అన్నారు. ఈ దసరా పండగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకా ంక్షిస్తూ కలెక్టర్ గౌతమ్ జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## ఇంటింటికి వాటర్ క్యాన్ ల పంపిణి ఫిషరీస్ మెన్ జిల్లా చైర్మన్ సామల ధర్మ రాజు

జన సముద్రం జిల్లా ప్రతినిధి:- భువనగిరి పట్టణం లోని స్థానిక 2 వార్డ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిషర్స్ మెన్ చైర్మన్ సామల ధర్మరాజు గచ్చు బాయి మరియు యోసఫ్ నగర్ రామ్ నగర్ లో ప్రతి ఇంటికి వాటర్ క్యాన్ లో పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్బంగా వారు మాట్లాడు తు వార్డ్ లోని సమస్య గురించి తెలుసుకున్నారు సమస్య వెంటనే భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి తెలిపి వార్డ్ అన్నీ సమస్య పరిష్కారం చేస్తా అని హామీ ఇచ్చారు మరియు వార్డ్ లో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తా అని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం లో ఎర్ర ఆంజనేయులు. ఇండ్లు నరసింహ. శాగంటి జహంగీర్. రాంచందర్. అంజయ్య. రాములు. ఎండీ ముబీన్. శ్రీనాథ్. లతీఫ్. నగేష్. సామల విజయ్ కుమార్. కార్తీక్. అజయ్. మధు. పోస సత్యనారాయణ. సాగర్ తదితరులు పాల్గున్నారు.



## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆత్రం సుగుణక్క

జన సముద్రం న్యూస్ (ఖానాపూర్ నియోజకవర్గం) అక్టోబర్ 11ఉమ్మడిఆదిలాబాద్ జిల్లా ఎంపీ నియోజకవర్గంలో జన్నారం మండలం రోటిగూడ గ్రామానికి చెందిన సేపూరి భూమా రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క బాధిత కుటుంబ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. భూమారెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. భూమా రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గాజుల సత్తయ్య, గాజుల సుగుణ, లావణ్య, చంద్రయ్య, సేపూరి లక్ష్మణ్, పల్లె రాజన్న, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

### - తెలిపిన కొంగంటి రాజ్ కుమార్



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి తెలంగాణ అతి పెద్ద పండుగ అయినటువంటి బతుకమ్మ, దసరా పండుగ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు జరుపుకోవాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మరియు తీన్మార్ మల్లన్న టీం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జి కొంగంటి రాజు కుమార్ శుభాకాంక్షలు తెలియజేసారు. అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు..మల్లన్న టీం సభ్యులు కోవరాజు సాగర్,నేదునూరి కుమార్ స్వామి, కొలుగూరి ప్రవీణ్ కుమార్ ,హమ్మద్ యాసీన్,చిలివేరి సాగర్, బండారి కృష్ణ, పాల్గొన్నారు.

## జర్నలిస్టు యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలి

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

వేములవాడ పట్టణానికి చెందిన జర్నలిస్టు యూసఫ్ పై రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి పోలీస్ స్టేషన్లో పోలీసులు పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె. బాపురావు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు పెరుక రవి లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు.యూసుఫ్ పై కక్షపూరితంగానే కేసు నమోదు చేసినట్లు తెలిసిందన్నారు. జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టడం తగదన్నారు. యూసుఫ్ ను వెంటనే విడుదల చేయాలన్నారు.



## జిల్లా ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు

### - ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.

జన సముద్రం న్యూస్, మిర్యాలగూడ, అక్టోబర్ 11 :విజయదశమి పండుగ పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరుపున శుభాకాంక్షలు తెలియజేస్తూ విజయదశమి అందరికి అన్ని రంగాలలో విజయం చేకూర్చాలని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆకాంక్షించారు. శక్తికి ప్రతీకగా నిలిచే విజయాలను చేకూర్చే పండుగ పర్వదినోత్సవం అందరికి సుఖ, సంతోషాలు కలిగించాలని ఆకాంక్షించారు.పోలీస్ శాఖలో ప్రతి అధికారి ప్రజా రక్షణలో ముందుంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నారని అన్నారు.



జనసముద్రం న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం గోధుమ కుంట గ్రామంలో శ్రీ దుర్గా మాత దేవి శరన్నవరాత్రి 9వ రోజు మైసా సుర మర్దని రూపంలో అలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు 'హెూమము మరియు కుంకుమార్చన గ్రామంలోని మహిళలు చాలా పెద్ద ఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదములు తీసుకోనైనది

## విజయదశమి శుభాకాంక్షలు: నల్లమోతు భాస్కర్ రావు

### నియోజకవర్గ ప్రజలందరూ పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలి.

### మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



జన సముద్రం న్యూస్, మిర్యాలగూడ, అక్టోబర్ 11:

నియోజకవర్గ ప్రజలకు మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పండుగ యొక్క విశిష్టత తెలుపుతూ.. దుర్గాదేవి తొమ్మిది రాత్రుల పాటు రాక్షసులను వెంటాడి సంహరించిందని చివరికి రాక్షసులపై విజయం సాధించిం దని అన్నారు.దానికి గుర్తుగా దసరా పండుగ ను జరుపు కుంటున్నామనితెలిపారు. దుర్గుణాలే రాక్షసులు, మనలోని దైవాంశే ఆ మహాశక్తని ఆ శక్తిని గుర్తించి ఆరాధించి తద్వారా మనలోని దుర్గుణాలను తొలగించమని వేడుకోవడమే దుర్గా నవరాత్రుల పూజలోని అంతర్ధానమని తెలిపారు. తొమ్మిది రోజుల నవరాత్రి పూజలో పుని తుడై జీవుడు దశమితిథి పూజతో విద్యా శక్తి అనుగ్రహాన్ని పొందుతాడని పురాణాలు సూచించుచున్నాయి.అదే విజయదశమి పూజ.విజయాలకు కారకమైన పండుగ ఇది. పది అంటే దశరాత్రుల పండగ అదే దసరా అయ్యింది. పది తలల రావణాసురుడిపై రాముడు విజయం సాధించిన రోజు అని అందుకే దస్ హరా.. అని కొందరు అంటారని ఏదేమైన చెడు పైన మంచి విజయం సాధించిన రోజు సూచనగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా పండుగను ఉత్సాహంగా జరుపుకోవాలని తెలిపారు.



## వినియోగదారులకు వంటనూనెల ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి యువ నాయకులు శ్రీ డాక్టర్ లక్ష్మి ప్రసాద్ రెడ్డి

రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబరు,11

రాష్ట్రంలో అధిక ధరల కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతుండడంతో రాష్ట్ర ప్రభుత్వం సరసమైన ధరలకు అందుబాటులో ఉండేటట్లు వంటనూనెలు కు సంబందించి కొంత మంది ట్రేడర్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో భాగంగా వినియోగదారుల వ్యవహారములు మరియు ఆహార పౌరసరఫరాల శాఖ వారి ఆధ్వర్యంలో ఈరోజు రాయచోటి టౌన్ లో %వాజీదీ% ట్రేడర్స్ నందు వినియోగదారులకు ఆయిల్ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీడీపి యువ నాయకులు డాక్టర్ల శ్రీ లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం అధికధరలతో ప్రజలు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా మంచి విషయమని కాబట్టి వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మురికి నీటి కుంటగా మారిన జోరాణికుంట హిందూ స్మశాన వాటిక

**స్మశాన పరిరక్షణ బాధ్యత పట్టించుకోని రెవిన్యూ సిబ్బంది**

**గతంలో 40 సమాధులను ధ్వంసం చేసి స్మశానం మధ్య నుండి రోడ్డు వేయాలని ప్రయ త్నించిన కబ్జాదారులు**

**ప్రజా సంఘాలు విద్యార్థి సంఘాలు సామాజిక కార్యకర్తలు మరియు స్థానికులు అడ్డుకోవ డంతో ఆగిన పనులు**



రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబరు,11

రాయచోటి పట్టడానికి తూర్పు సరిహద్దు భాగంలో గున్ని కుంట్ల రోడ్డుమార్గంలో రోడ్డుకు ఇరువైపులా సర్వేనెంబర్ 801 లో గల 06 ఎకరాల 80 సెంట్లు పరిధిలోని జోరాణికుంట హిందూ స్మశాన వాటిక పూర్తిగా ముళ్ల పొదలు మురికి కాలువలతో మురికి నీటి గుంటగామారిపోయింది.గత ప్రభుత్వ హయాంలో నగరంలోని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాదారులు,రాజకీయ నాయకుల పలుకుబడితో రెవెన్యూ అధికారు లను ప్రలోభపరచుకుని లక్షల రూపాయలు ముట్టజెప్పి స్మశాన వాటికకు ఆనుకుని ఉన్న సర్వే నెంబర్ 804, 805 వ్యవసాయ పొలాలకు దారిని చూపించాలన్న నెపంతో స్మశానం మధ్యనుండి టి ప్పర్లు,జె.సి.బి ల సాయంతో మట్టి తోలి ప్రొక్లైన్లసాయంతో సుమారు 40 సమాధులను పూర్తి గా ధ్వంసం చేసి మట్టితో పూడ్చివేసి రోడ్డు వే యడానికి ప్రయత్నం చేయడం జరిగింది.ఇది గమనించిన సిపిఐ ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాలు సామాజిక కార్యకర్తలు స్థానికుల సాయంతో ఆక్రమణదారులను అడ్డగించి పనులను నిలిపివేయించారు.కబ్జాదారులకు వత్తాసు పలి కిన అప్పటి ఎమ్మార్వో సుబ్రహ్మ ణ్యంను ఘొరావ్ చేసి నిలదీయడం జరిగింది.తర్వాత కొంతమంది కౌన్సిలర్లు ఎమ్మార్వో కు స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ నిర్మించాలని అందులో బోరుబావిని ఏర్పాటు చేసి ఒకకుటుంబం నివాసంఉండ టానికి ఇంటిని నిర్మించి స్మశాన వా టిక దగ్గర అంత్యక్రియల సమయం లో సంస్కారాలను చేసే ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొ నడం జరిగింది.ఇంతవరకూ అలాం టి ప్రయత్నం ఏదీజరగ లేదు.ఇప్పు డైనా ప్రభుత్వం మారినందువల్ల స్మ శానవాటిక సంరక్షణ బాధ్యత రెవి న్యూ అధికారులు తీసుకునే విధం గా స్థానిక మంత్రివర్యులు చొరవ చూపి కలెక్టర్ కు ఆదేశాలిస్తారని స్థానిక ప్రజలు ఆశగా ఎదురుచూ స్తున్నారు.

# ఏపీలో కొత్త మద్యం షాపులకు పోటెత్తుతున్న దరఖాస్తులు.

**అమెరికా, యూరప్ నుంచి కూడా రిజిస్ట్రేషన్లు!**

**ఏపీలో మొత్తం 3,396 వైన్ షాపులకు దరఖాస్తుల స్వీకరణ**

**వైన్ షాపుల నోటిఫికేషన్ కు భారీ స్పందన**

**శుక్రవారం రాత్రి 7 గంటలకు ముగియనున్న దరఖాస్తు గడువు**



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 11, అమరావతి. ఏపీలో కొత్త మద్యం షాపులకు దరఖాస్తు గడువు ఈ రాత్రి 7 గంటలకు ముగియనుంది. శుక్రవారం చివరి రోజు కావడంతో వైన్ షాపులకు దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,396 మద్యం షాపులకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇవాళ చివరి రోజు కాగా... శుక్రవారం మరో 20 వేల దరఖాస్తులు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే జరిగితే ప్రభుత్వ ఖజానాకు రూ. 1,600 కోట్లకు పైగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. మరోవైపు ఎన్టీఆర్ జిల్లాలో మద్యం షాపులకు అత్యధికంగా, అల్లూరి జిల్లాలో తక్కువగా దరఖాస్తులు వచ్చాయి. నిన్న అర్ధరాత్రి వరకు ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 113 షాపులకు గాను 4,839 మంది దరఖాస్తు చేసుకున్నారు. అల్లూరి జిల్లాలో మొత్తం 40 వైన్ షాపులకు గాను 869 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. అమెరికా, యూరప్ నుంచి కూడా 20 దరఖాస్తులు వచ్చాయని అధికారులు వెల్లడించారు. ఇంకోవైపు అబ్కారీ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ... ఆన్ లైన్లో దరఖాస్తు కోసం 11వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు అవకాశం ఉంటుందని... రిజిస్ట్రేషన్ తర్వాత రాత్రి 12 గంటల లోపు దరఖాస్తు రుసుము చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. బ్యాంకు డీడీతో నేరుగా ఎక్సైజ్ స్టేషన్లకు వచ్చి దరఖాస్తు సమర్పించేవారు... సాయంత్రం 7 గంటల లోపు క్యూలైన్లలో ఉండాలని తెలిపారు. సంబంధిత పత్రాలతో 7 గంటల లోపు వచ్చిన వారికి టోకెన్లు అందించి, క్రమ పద్ధతిలో వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు.

# నూతన బస్సులు ప్రారంభించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**వినుకొండ ఆర్టిసి డిపోలో 6 నూతన బస్సులు ప్రారంభం.**



వినుకొండ, జనసముద్రం న్యూస్ అక్టోబర్,11.ఆర్టిసి డిపోకు కొత్తగా కేటాయించిన 2 ఇంద్ర ఏసి బస్సులు, 4 ఎక్స్ప్రెస్ బస్సుల సర్వీసులను రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలను నాటారు. వినుకొండ ఆర్టీసీ డిపో ను ?15 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో సువిశాలమైన ప్రాంగణంలో మోడ్రన్ బస్ స్టాండ్ ఏర్పాటు కు ప్రణాళికలు సిద్ధం చేసి నవీకరించనున్నామని రవాణాశాఖ మంత్రి తెలిపారు. వినుకొండలో స్టేడియం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆంజనేయులు, మంత్రి రాంప్రసాద్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి చాలా తేడా ఉందని, విధ్వంసం తప్ప అభివృద్ధి లేదని, స్థానిక శాసన సభ్యులు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు డిల్లికి వెళ్లి నిధులు తీసుకొచ్చారని, జగన్ మోహన్ రెడ్డి బూడిద తప్ప ఏమీ తేవడం చేతకలేదని ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే జివి ఆంజనేయులు పాటు అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ కందుకూరు డిపోకు లాభాలు వచ్చేలా అధికారులు, కార్మికులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు, యూనియన్ల నాయకులు పలు సమస్యలను మంత్రి దష్టికి తీసుకువచ్చారు. ఆర్టిసి గ్యారేజ్, బస్టాండ్ ఆవరణలో అసంపూర్తిగా ఉన్న, సమస్యలన్నీ సంబంధిత మంత్రి దృష్టలో ఉంచారు. డిపో మేనేజర్ శ్రీనివాసరావు, ఈ.డి. వేంకటేశ్వరరావు, రవాణా అధికారులు ఉన్నారు.

## కార్యకర్తలకు అండగా నిలబడాలి

## వైఎస్ఆర్సిపి బీసీ సెల్ నాయకుడికి అధినేత సూచన

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 11,



ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డితో చిటికిన శ్రీనివాస్ , వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు అండగా నిలబడి వారికి భరోసా కల్పిస్తూ పార్టీ పటిష్టతకు కృషి చేయాల్సిందిగా వైఎస్ఆర్సిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి సూచించారని ఏలూరు జిల్లా గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిటికిన శ్రీనివాస్ గురువారం తెలిపారు. తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో కలుసుకున్న సందర్భంగా పార్టీ గురించి శ్రేణుల గురించి దిశా నిర్దేశం చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాల హామీ కూటమి ప్రభుత్వం నీరుగార్చిందని దీంతో ప్రజలలో ఉన్న అసంతృప్తికి మద్దతు ఇస్తూ ప్రజాప్రతినిధులను నిలదీయాల్సిందిగా సూచించారు అన్నారు. ఈ సందర్భంగా కొయ్యలగూడెం మండలంలో పదవులు ఉండి కూడా పార్టీకి అండగా నిలబడని వారినీ, కూటమి నేతలను ప్రశ్నించలేని వారి వివరాలతో పాటు, పార్టీ కోసం కష్టపడుతున్న వారి వివరాలను జగన్ అడిగి తెలుసుకున్నారన్నారు.

# విలేకరులమంటూ నకిలీ వ్యక్తుల దందా

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 11,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, రాజవరం పంచాయతీ పరిసర ప్రాంతాలలో ఇరువురు వ్యక్తులు విలేకరుల మంటూ వసూళ్లకు పాల్పడుతున్నారని ప్రజలు, రైతులు గగ్గోలు పెడుతున్నారు. శుక్రవారం పంచాయతీ కార్యాలయం వద్ద పలువురు వ్యక్తులు విలేకరులకు ఫిర్యాదు చేశారు. రోషన్ కుమార్ బాబు, వంశీ అనే ఇరువురు వ్యక్తులు మట్టి, ఇసుక ట్రాక్టర్ల నుండి వసూళ్ళు చేస్తున్నారని ఇవ్వని వారిపై దౌర్జన్యానికి దిగుతున్నారన్నారు. అదేవిధంగా ఎర్ర కాలవ వంతెన పై తెల్లవారుజాము వేళల్లో కాపు కాసి బియ్యం లోడులతో వెళ్తున్న వాహనాలను వాపి భారీ మొత్తంలో సొమ్ములు దండుకుంటున్నారని అన్నారు. ఇటీవల ప్యాసింజర్ ఆటోలో ఒక మహిళ సుమారు యాభై కేజీల రేషన్ బియ్యాన్ని తీసుకు వెళు తుండగా ఆపి భయపెట్టి వసూలు చేశారన్నారు. ఇసుకను తీసుకువెళ్లే ఎడ్లబళ్లను సైతం వదలడం లేదని ఇసుక రవాణా పై అవగాహన లేని వ్యక్తులు సొమ్ములు ఇచ్చుకొని నష్టపోతున్నారు. రైతుల పొలంలో మట్టిని తీసుకు వెళుతున్న సమయంలో కూడా ఇదే బెదిరింపులకు పాల్పడి ఇద్దరు యువకులు వసూలు చేస్తున్నారని వాపోయారు. కాగా దీనిపై ఎస్ఐ వి చంద్రశేఖర్ మాట్లాడుతూ విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు.



# సాగర్ కాలువ మరమ్మత్తు పనులు ప్రారంభం

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 11, పల్నాడు జిల్లా, గురజాల.

నియోజకవర్గం లో సాగర్ కాలువ మరమ్మత్తు పనులు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. నర్సరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పనులు ప్రారంభించారు. గత వైసీపీ పాలనలో కాలువ నిర్వహణ పట్టించుకోకపోవడం వల్ల.... కాలువల్లో కంప చెట్లు పెరిగి నీరు ముందుకెళ్లని పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ పాపాలు రైతులకు శాపంగా మారి, రైతులకు సాగునీరు ఇవ్వలేని పరిస్థితి. నేడు ఆ సమస్యకు పరిష్కారం చూపిస్తూ, సాగర్ కాలువల మరమ్మతు పనులు ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. దీంతో నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# జర్నలిస్టులపై దాడులకి తెగబడే వారికి హెచ్చరిక

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మాచర్ల నియోజకవర్గం, అక్టోబర్ 11 .

రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంరక్షణ కోసం కొత్త చట్టాన్ని రూపొందించింది. సుప్రీంకోర్టు కూడా ఇటీవల జర్నలిస్టుల పై దాడులు జరిగితే సహించేది లేదంటూ, పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలంటూ తీర్పు ని ఇవ్వటం జరిగింది.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం జర్నలిస్టులపై అసభ్యకర కామెంట్స్ చేసినా, దాడులకి తెగబడినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవంటూ హెచ్చరిక జారీ చేశారు. ముఖ్యమంత్రి చెప్పినా కూడా కొన్ని ప్రాంతాల్లో జర్నలిస్టుల పై దాడులు కామెంట్స్ జరుగుతున్న క్రమంలో కొన్ని జర్నలిస్టు సంఘాలు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలవనున్నట్లు విశ్వసనీయమైన సమాచారం.

## మహిషాసుర మర్దిని" అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 10, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం. లోని యర్రబాలెం గ్రామంలో గల శ్రీ హరిహర బాలనాగేంద్రస్వామి దేవస్థానం సన్నిధిలోని కనకదుర్గమ్మ దేవాలయం లో దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవారు 9వ రోజు మహిషాసుర మర్దిని గా భక్తులకు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో అమ్మవారి ని దర్శించుకొన్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# లక్కిరెడ్డి పల్లె మండల ప్రజ లకు విజయదశమి శు భాకాంక్షలు తెలియజేసిన యనమల మదన్మోహన్

**చెడుపై మంచి, చీకటిపై వెలుగు, అధర్మంపై ధర్మం గెలిచిన రోజు**

లక్కిరెడ్డిపల్లె రిపోర్టర్, రాయచోటి నియోజకవర్గం, జనసముద్రం న్యూస్,అక్టోబర్ 10

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డి పల్లి మండలం నందు నూతనంగా ఏర్పాటైన టిడిపి కార్యాలయంలో మండల ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు మాజీ ఎంపీటీసీ మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్ తెలియజేశాడు దుర్గామాత మహిషాసురుని సంహరించి చెడుపై మంచి, చీకటిపై వెలుగు,అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండ గే విజయదశమి పండుగ అని తెలియజేశాడు నవరాత్రులలో భాగంగా శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో వివిధ రూపాలలో పూజించి పదవరోజు దశమితో విజయానికి సంకేతంగా దసరాపండుగ జరుపుకోవాలని ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురా రోగ్యాలతో, ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, ఆ తల్లిని కోరుకుంటున్న అని ఆయన తెలియ జేశారు ఈ కార్యక్రమంలోటిడిపి కార్యకర్తలు,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు

## రాయచోటి విద్యుత్ శాఖ ఎస్ఈ గా చంద్రశేఖర్ రెడ్డి

రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబరు,11



రాయచోటి విద్యుత్ శాఖ ఎస్ఈ గా చంద్రశేఖర్ రెడ్డి రాయచోటి విద్యుత్ శాఖ నూతన ఇంజనీరింగ్ సూపరిం టెండెంట్ గా శుక్రవారం చంద్రశేఖర్ రెడ్డి విద్యుత్ కార్యాల యంలో బాధ్యతలు స్వీకరించారు. తిరుపతి కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజనీరింగ్ సూపరింటెండెంట్ గా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీలలో భాగంగా రాయచోటి విద్యుత్ శాఖ కార్యాలయంలో ఇంజనీరింగ్ సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించారు. రాయచోటి విద్యుత్ శాఖ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు.



# .రతన్ టాటా కు భారతరత్న ప్రకటించాలి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 11,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని సురక్ష హాస్పిటల్ లో రతన్ టాటా సంస్మరణ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం. స్వర్గీయ రతన్ టాటాకు భారతరత్న పురస్కారం ప్రకటించాలి అని సురక్ష హాస్పిటల్ అధినేత కొండముది దిలీప్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారంహాస్పిటల్ ప్రాంగణంలో రతన్ టాటా సంస్మరణ కార్యక్రమం కొయ్యలగూడెంప్రెస్ క్లబ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు. కరోనా విపత్కర పరిస్థితులలో తన సంస్థలోని ఏ ఒక్క ఉద్యోగిని తొలగించకుండా కార్పొరేట్ దిగ్గజాలకి స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. సాధారణ ప్రజలకు సైతం అందుబాటులో ఉండే ధరలతో టాటా ఉత్పాదనలను అందించారని అన్నారు.ఆయనలో గొప్ప దేశభక్తి ఇమిడి ఉందని, మానవత్వానికి ప్రతిరూపం అన్నారు. ఈ సందర్భంగా రతన్ టాటా చిత్రపటానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన జ్ఞాపకార్థం హాస్పటల్లో శుక్రవారం ఉచిత ఓపి నిర్వహించి పలు విభాగాలలో రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు చిటికిన రమేష్ ,అధ్యక్షుడు వీరవరపు నివాస్, ఉపాధ్యక్షుడు మన్నే దుర్గా యాదవ్ , కార్యదర్శి సొలస సుధాకర్ , వాగు.పార్థసారథి హరికృష్ణ , సభ్యుడు ఈడ్పుగంటి. మనోహర్ చౌదరి ప్రధాన కార్యదర్శి జొన్న కూటీ మహేష్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



## రాజంపేట పట్టణం అమ్మవారిశాల శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి అమ్మవారిని దర్శించుకున్న రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ శ్రీ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం

రాజంపేట జనసముద్రం న్యూస్ అక్టోబరు,11
శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజంపేట పట్టణంలోని అమ్మవారిశాల శ్రీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో శ్రీ ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరియు దసరా ఉత్సవ కమిటీ వారి ఆహ్వానం మేరకు ఈరోజు ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గౌరవ,,శ్రీ సుగవాసి బాల సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా వేద పండితులు బాల సుబ్రహ్మణ్యంగారిని అమ్మవారి దుశ్యాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మరియు దసరా



ఉత్సవ కమిటీ సభ్యులు మరియు టీడీపీ,జనసేన,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ప్రతి పల్లె కు మంచినీరు అందించడమే మా లక్ష్యం డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అపర భగీరథునిగా పేరు తెచ్చుకుంటున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





రామాపురం, రాయచోటి నియోజకవర్గం,
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 11
రామాపురంమండలం చిట్లూరు గ్రామం సూరకవాండ్లపల్లి, మరియు ఏకిలపల్లి,గత కొంత కాలంగా మంచినీటి సమస్య తోపాటు ఫ్లోరైడ్ సహిత సమస్య ఉంది. గతంలో ఎన్ని సార్లు ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లినా పట్టించుకున్న నాథులు లేకుండా పోయారు. నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక స్థానిక నాయకులు నందలూరి కోటిరెడ్డి, నందలూరి రామంజుల్ రెడ్డి లు సమస్యను మంత్రి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మంత్రి తన సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కి వివరించి బోర్ వేయించాలని ఆదేశించారు. దీంతో నేడు సూరకవాండ్ల పల్లెలో మంత్రి సోదరుని సాయంతో స్థానిక నేతలు నందలూరి కోటిరెడ్డి, నందలూరి రామాంజుల్ రెడ్డి ఆధ్వర్యంలో నేడు బోర్ వేయించారు. సుమారు రెండు ఇంచీల నీరు బోరు నుంచి వస్తోంది. దీంతో పల్లె ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆయన సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి కి ఊరి ప్రజలు కృతజ్ఞతలు చెబుతున్నారు. ఈరోజు మంత్రిగారి సహాయంతో రెండు ఊర్లలో రెండు బోర్లు వేయడం, రెండు బోర్లలో నీరు రావడం విశేషం

## విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా దేవి శరన్నవరాత్రుల తొమ్మిదవ రోజు మహోత్సవ కార్యక్రమం

జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
స్థానిక దొనకొండ మండలంలోని విరాట్ నగర్ లో గల శ్రీ ఆనంద ఆశ్రమంలో ఘనంగా 9వ రోజు దేవి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహించారు ముందుగా శ్రీ ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న శ్రీ ఈశ్వరి మహాదేవి శ్రీ మద్దినిగా దర్శనమిచ్చారు శ్రీ గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామివారికి శ్రీ కాశి అన్నపూర్ణ విశ్వేశ్వరుడికి పంచామృత అభిషేకాలు. ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం 7 గంటల నుండి పంచ అమృత అభిషేకాలు అమ్మవారి అష్టోత్తర శతనామావళి శ్రీ కాళికాంబ సప్తశతి సామూహిక కుంకుమార్చన లో ఆయుధ పూజలు భజనలు చేసి ధూప దీప నైవేద్యాలు సమర్పించి సామూహిక పంచ హారతులు ఇచ్చారు మనీ బాబు శర్మ తీర్థ ప్రసాదాలు అందజేశారు రేపు జరగబోయే కార్యక్రమాన్ని ఉద్దేశించి బైరవ నంద స్వామి మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా ఆశ్రమంలో వేంచేసియున్న దేవి దేవతలకు ప్రత్యేక అభిషేకాలు ప్రత్యేక





అలంకరణలో శ్రీ లక్ష్మీ గణపతి హోమం. చండీ హోమాలు నిర్వహించి అమ్మవారు రాజరాజేశ్వరిగా జగదీశ్వరిగా దర్శనమిస్తారని భైరవానంద స్వామి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావలసిందిగా భైరవానంద స్వామి కోరారు

## 74వ వార్డులో గణపతి యూత్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా దేవి శరన్న వరాత్రులు సందర్భంగా అమ్మవారి సారీ ఊరేగింపు



జనసముద్రం న్యూస్, దయాళ్ నగర్, విశాఖపట్నం,11అక్టోబర్
74 వ వార్డు దయాల్ నగర్ బజాజ్ షోరూం పక్కవెనక వీధి లో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రులు సందర్భంగా అమ్మవారి సరీ ఊరేగింపు జరిగినది దీనికి ముఖ్యఅతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని సరీ ముందుగా ఎత్తుకొని ఊరేగింపు గడు రమ్యంగా జరిగినది దుర్గాదేవి వేషాలతో. కోలాటం. డబ్బులు. డీజే లు. కోబ్రా డాన్సులతో అది భారీగా ఊరేగింపు జరిగినది వంశి రెడ్డి మాట్లాడుతూ సారి ఊరేగింపు అంతే ఆస మస్య కాదు చాలా డబ్బుతో కూడుకున్న పని గ్రామస్తులందరూ ఆ తల్లి దీవెనలు ఆశీస్సులు మాపై ఉండబట్టి ఇంత భారీగా ఊరేగింపు చేయడం జరుగుతుందని చెప్పడం జరిగింది నేను గాజువాక నియోజకవర్గం లోని ఇంత భారీ ఊరేగింపు ఎన్నడూ చూడ లేదు ఈరోజు ఈ తల్లి ఊరేగింపు ఇంత భారీగా జరగడం నన్ను ముఖ్యఅతిథిగా పిలవడం నాకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో గిన్ని అప్పల రెడ్డి. బి. శివారెడ్డిఆటోమేకానిక్. బోయి వెంకటరమణారెడ్డి. కీర్తన రెడ్డి కోచింగ్ సెంటర్. మద్ది పైడిరాజు. రమణారెడ్డి. మరియు లక్ష్మీ గణపతి యూత్. గ్రామ పెద్దలు. యువకులు. మహిళలు పాల్గొన్నారు

## .ఏపీకి తుఫాను ముప్పు.. మరో మూడు రోజులు వానలు : వాతావరణ శాఖ

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 11:
ఏపీకి తుఫాను ముప్పు.. మరో మూడు రోజులు పాటు వానలు కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది.
ఏపీకి మరో తుఫాను ముప్పు పొంచి ఉంది. బంగాళాఖాతంలో శనివారం నాటికి ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇది తీవ్ర వాయుగుండంగా మారి ఈ నెల 17 నాటికి ఏపీలోనే తీరం దాటవచ్చని సమాచారం. దీని ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14 నుంచి 16 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది.



## బాలికలకు సన్మానం



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 11, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో శ్రీచక్ర సహిత కనకదుర్గమ్మ ఆలయంలో బాలికలను సన్మానిస్తున్న దృశ్యం,అంతర్జాతీయబాలికలదినోత్సవాన్ని శుక్రవారం కొయ్యలగూడెంలో వినూత్నంగా నిర్వహించారు. టెంపుల్స్ సెంటర్లోని శ్రీ చక్ర సహిత కనకదుర్గమ్మ ఆలయంలో భక్తులు కలసి తొమ్మిదిమంది బాలికలను నవదుర్గలుగా భావిస్తూ వారికి పాలకమండలి చైర్మన్ మంతెన సోమరాజు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు మామిళ్ళపల్లి దేసీతారాం వేదమంత్రోచ్చారణల నడుమ నవబాలికలను నవదుర్గలుగా కొలుస్తూ పసుపు కుంకుమలు, నూతన వస్త్రాలను, విద్యా సామాగ్రిని అందజేసి ఆశీర్వదించారు. శరన్నవరాత్రులవేళ బాలికలను సన్మానించడం స్ఫూర్తిదాయకమని, బాలికలలో ఆత్మస్థైర్యం ఏర్పడుతుందని భక్తులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ



రాజంపేట,జనసముద్రం న్యూస్
ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమమే రాజంపేట ప్రెస్ క్లబ్ ధ్యేయమని గౌరవ అధ్యక్షులు వెంకటరెడ్డి, అధ్యక్షుడు బచ్చోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య అన్నారు. విజయదశమి పండుగను పురస్కరించుకొని రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు స్వీట్ బాక్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతర సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే విజయదశమి సందర్భంగా కమిటీ సభ్యులకు కూడా స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.
ఈ విజయదశమి పండుగ పాత్రికేయుల జీవితాలలో కొత్త వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు, ఓబులేసు, కోశాధికారి సునీల్, కార్యనిర్వాహక కార్యదర్శులు కళ్యాణ్, రాయల్, మండ్ల శ్రీహరి, దుర్గయ్య, వెంకటసుబ్బయ్య, నరసింహ, నాగేంద్రప్రసాద్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునిటీ నీటి సమస్యను పరిష్కరించిన పామిడి ఇంచార్జ్



జనసముద్రం న్యూస్ అక్టోబర్ 11 ( పామిడి )
పామిడి పట్టణం లో ఉన్న నాలుగో వార్డు అంబేద్కర్ కాలనీ నందు తాగునిటీ బోరు చెడిపోయిన విషయం తెలుసుకున్న, గుమ్మనూరు ఈశ్వర్ దసరా పండుగ ఉన్నందున కాలనీవాసులు ఇబ్బంది పడకుండా పామిడి ఈవో కీ చెప్పి కొత్త మోటార్ అమర్చి నీరు సరఫరా చేయడం జరిగింది అంబేద్కర్ కాలనీవాసులు గుమ్మనూరు ఈశ్వర్ కు పామిడి ఈవో కి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు హాజరయ్యారు.

## సందడిగా జరిపే పండగే దసరా



జనసముద్రం న్యూస్,
అక్టోబర్ 11 ,అనంతపురం జిల్లా:
హిందువులు పది రోజుల పాటు సందడిగా సరదాగా జరుపుకునే పండగ దసరా.
అమ్మవారు పది రోజులలో వివిధ రూపాలలో భక్తులకు జీవితంలో ఎలా ఉండాలి అని చెప్పేటువంటిది దసరాఅని రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు కేఎం షకీల్ షఫీ అన్నారు.
అన్నిపండగలుసమానంగా కుల మతాలు భేదంలేకుండా జరుపు కునేటు వంటిదే భారతదేశం సంస్కృతి అని తెలిపారు.
విజయదశమి విజయాలను చేకూర్చే విధంగా ప్రతి హిందువు విజయపతంలో నడవాలని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## గణేష్ నగర్ రజకుల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



చొప్పదండి, (జనసముద్రం న్యూస్):
చొప్పదండి పట్టణం గణేష్ నగర్ రజకుల ఆధ్వర్యంలో మహిళలు ఆట పాటలతో బతుకమ్మ పండుగజరుపుకున్నారు.
మండలంలోని అన్ని గ్రామాలలో ఎంగిలి పూలతో మొదలైన బతుకమ్మ వేడుకలను బుధవారం రోజున తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతిబింబంగా ఆడపడుచులు రంగురంగులతో పూలను పేర్చి అంగరంగ వైభవంగా కోలాటాలతో మహిళలు సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగ నిర్వహించుకుని బతుకమ్మ ఘాట్ ల వద్ద నిమజ్జనం చేశారు.

## శ్రీ రాజ రాజేశ్వరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన సర్వమంగళ దేవి అమ్మవారు

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 11 మండల కేంద్రంలోని విశ్వ భారతి స్కూల్ సమీపంలో వెలసిన సర్వమంగళ దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు శ్రీ రాజ రాజేశ్వరి దేవి గా అమ్మవారిని ప్రత్యేకంగా అమ్మవారిని ప్రధాన అర్చకులు శ్రీహరి స్వామి అలంకరించారు. ఈ సందర్భంగా కుంకుమార్చనలు మంగళ హారతుల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. నేడు విజయదశమి సందర్భంగా హోమాలు , స్వామివారి కల్యాణం , మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం , సాయంత్రం 5 గంటలకు అమ్మవారు పురః వీధుల గుండా కోలాటాలు , భజనలు సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఊరేగింపు ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు చంద్రశేఖర్ రెడ్డి, ఓబులేశ్వరమ్మ ,ఆలయ ధర్మకర్తలు గొర్ల మోహన్ రెడ్డి , భూదేవమ్మ ఆలయ కమిటీ సభ్యులు , భక్తులు పాల్గొన్నారు

## నేడు గొప్ప ప్రారంభోత్సవం




రైల్వే కోడూర్
జనసముద్రం, న్యూస్ అక్టోబర్ 11.
ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, ముక్కావారి పల్లి హైవే రోడ్డు జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం అంతర్జాతీయ సేవా ట్రస్ట్ వారి అనుబంధంతో, ఉమెన్స్ ట్రైవ్ ఏ.పి. సేవట్రస్ట్,అనుబంధంతో, మహిళా శక్తి ఆర్గనైజేషన్ జాతీయ సేవా ట్రస్ట్ అనుబంధంతో, ఆర్కే హెల్పింగ్ హ్యాండ్ కువైట్ సేవా ట్రస్ట్, వారి బృందం అనుబంధంతో ఏపీ పి టి డి డి ఇ ఏ అనుబంధంతో నాదెండ్ల .చాముండేశ్వరి దేవి టైలరింగ్ సెంటర్ అండ్ బోటిక్ సెంటర్ గొప్ప ప్రారంభోత్సవం 12-10-2024 వ తేదీ విజయదశమి రోజున ప్రారంభం. ఇందు లో కుల మతాలకు, రాజకీయాలకు, ప్రాంతాలకు, వర్గాలకు అతీతంగా టైలరింగ్ సెంటర్ ద్వారా వచ్చిన ప్రతి రూపాయిని పేదల ఆకలి తీర్చుటకు ట్రస్టు నకు ఉపయోగించెదరు. ఇందులో టైలర్లుగా ఉద్యోగం చేయు వారికి 6000 నుండి 28 వేల వరకు వారి నైపుణ్యమును బట్టి ఆకర్షణీయమైన జీతము ప్రతినెలా క్రమం తప్పకుండా ఇవ్వబడును. శాశ్వత ఉద్యోగ అవకాశం కలదు క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెను.
9703105755, 9014184279, 9030068619, 8501005384.

## దసరా సందర్భంగా చిట్వేలి గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ చౌడవరం ఉమా మహేశ్వర రెడ్డి



చిట్వేలి జనసముద్రం సెప్టెంబర్ 11
చిట్వేలిగ్రామ పంచాయతీ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు ప్రతీ ఏటా తన సొంత నిధులతో బట్టల పంపిణీ చేయడం రివాజు. దసరా పండుగను పురస్కరించుకొని చిట్వేలి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిబ్బందికి బట్టలు పంపిణీ చేశారు.
తదుపరి ఉప సర్పంచ్ గారిని సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగను పిల్ల పాపలతో సంతోషంగా జరుపుకోవాలని సిబ్బందితో తన ఆనందాన్ని పంచుకున్నారు. మరియు గ్రామ పంచాయతీ ప్రజలు కూడా ఈ దసరా పండుగను సంతోషంగా జరుపుకోవాలని అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లెలా ఆ అమ్మవారి కరుణా కటాక్షాలు ఉండాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ కి తరలింపు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, అక్టోబర్ 11, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని యర్రంపేట గ్రామం సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు అఅని తమకు అందిన ముందస్తు సమాచారంతో యర్రంపేట గ్రామ సమీపంలో కొయ్యలగూడెం ఎస్సై వి చంద్రశేఖర్ తన సిబ్బందితో కలిసి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్నటువంటి ట్రాక్టర్ ఏపీ 37 టి యు 21 61 నెంబర్ గల ట్రాక్టర్ను మరియు డ్రైవర్ను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు ఆయన తెలిపారు ఇసుక విలువ సుమారు 2500 రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు

## 8వ వార్డు లో శ్రీ వరసిద్ధి వినాయకుని దేవస్థానం లో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మద్దిగపు దంపతులు



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 11,
పల్నాడు జిల్లా, మాచర్ల.
పట్టణంలోని 8వ వార్డులో వేంచేసి ఉన్న "శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు""శ్రీదేవిశరన్నవరాత్రులుసందర్భం గా 9వ రోజు ప్రత్యేక పూజా కార్యక్రమం లో మాచర్ల పట్టణ టీడీపీ నాయకులు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి వారి సతీమణి పద్మావతి పాల్గొన్నారు.

## కొత్తపల్లి గ్రామంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



జనసముద్రం న్యూస్ అక్టోబర్11
చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఘనంగా బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించుకోవడం జరిగింది. తెలంగాణ సాంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీక,తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రీతి పాత్రమైన,బతుకమ్మ పండుగను చివరి రోజు మహిళాలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మహిళలు తీరు తీరు పువ్వులతో బతుకమ్మలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.అనంతరం బతుకమ్మలను గ్రామ చెరువులో నిమర్జనం చెయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వేముల శ్రీకాంత్ ను స్మరించుకుంటూ రక్త దానం చేసిన స్నేహితులు.




జనసముద్రం న్యూస్ అక్టోబర్ 11 డిండి:
నల్లగొండ జిల్లా డిండి మండలం తవక్లాపూర్ గ్రామానికి చెందిన వేముల శ్రీకాంత్ ఇటీవల మరణించడం జరిగింది.తన స్నేహితుడిని స్మరించుకుంటూ స్నేహితులంతా కలిసి తవక్లాపూర్ గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి,ఎస్ ఎల్ ఎం ఎస్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకు సెంటర్ మరియు డాక్టర్ వేణు పర్యవేక్షణలో 65 మంది స్నేహితులు రక్తదానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ శ్రీకాంత్ మా నుండి దూరమైన మేము అతనిని మర్చిపోలేమన్నారు.తన స్నేహితుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్తూ,మీకు మేము ఎల్లవేళలా అండగా ఉంటామని వారన్నారు.
ఈకార్యక్రమంలోఎస్.రాజు,నూనెఅంజి,ఎండీశమీద్,ఎండీబాబర్,జె.రమేష్,సిహెచ్.గణేష్,సిహెచ్.రమేష్,సిహెచ్.అరవింద్,డి.వంశీ,బావవెంకటరమణ,చెల్లెలు పావని తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా యూ ట్యూబ్ చానెల్ ఓనర్స్ నూతన కమిటీ ఎన్నిక జిల్లా అధ్యక్షులు గా కె. వి.సుబ్బారావు



జనసముద్రంన్యూస్ అక్టోబర్ 11దొనకొండ ప్రతినిధి
ప్రకాశం జిల్లా యూట్యూబ్ ఛానల్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక దర్శి నగర పంచాయతీ అద్దంకి రోడ్డు రాఘవ ఫంక్షన్ హాల్లో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ తూము వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు కోటంశెట్టి హనుమంతరావు,జిల్లా అధ్యక్షులుగా కేవీ సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా ఎ. రంగస్వామి రెడ్డి, కోశాధికారిగా సోము చౌడారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గా చొప్పరపు నాగేశ్వర రావు,జాయింట్ సెక్రటరీ గా కొలా సంతోష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ డి.ప్రసన్న కుమార్,ఉప కోశాధికారిగా టి. శ్యామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గా వేమా శివకుమార్, జీ. సురేష్, జే.వెంకట్రావు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో కోర్ కమిటీ సభ్యులు జూపల్లి కోటేశ్వర రావు,పుప్పాల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 15న రాయచోటిలో లక్ష్మీ వృద్ధాశ్రమం ప్రారంభం

**- హాజరు కానున్న మంత్రి మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి, కలెక్టర్ శ్రీధర్, ఎస్ పి విద్యాసాగర్ నాయుడు, జె సి ఆదర్శ రాజేంద్రన్ తదితర నేతలు, అధికారులు**




రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబరు,11
ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి...
అర్చన విద్యాసంస్థల అధినేత డా పి మదన మోహన్ రెడ్డి విజ్ఞప్తి
అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం తిరుపతి నాయుడు కాలనీ (చిత్తూరు రోడ్- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా) అర్చన విజ్ఞాన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 15 -10 -2024 నాడు లక్ష్మీ వృద్ధాశ్రమం ను ప్రారంభిస్తున్నట్లు అర్చన విద్యాసంస్థల అధినేత డా పి మదన మోహన్ రెడ్డి తెలిపారు.
ఈ ప్రారంభ కార్యక్రమానికి రవాణా,క్రీడ మరియు యువజన మంత్రి వర్యులు మండిపల్లె రామ్ ప్రసాద్ రెడ్డి , అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి , ఎస్ పి విద్యాసాగర్ నాయుడు , జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర తదితర నేతలు,అధికారులు హాజరవుచున్నారన్నారు.
ఎటువంటి ఆదరణ లేని 60 ఏళ్ళు పైబడిన వృద్ధులకు ఉచితంగా భోజనం, నివాసం,వైద్యం తదితర అన్ని సౌకర్యాలను ఇక్కడ కల్పించడం జరుగుతుందన్నారు. వృద్ధులకు చేయూతని

## సాధు కామాక్షమ్మ అమ్మవారిని దర్శించుకున్న తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు





రాజంపేట పట్టణం/పార్లమెంట్ క్యాంపు కార్యాలయం .రాజంపేట జనసముద్రం న్యూస్ అక్టోబరు,11
నేడు శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రాజంపేట పట్టణం రెడ్డి వారి వీధి శ్రీ సాధు కామాక్షమ్మ అమ్మవారి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు విచ్చేసి శ్రీ మహిషాసుర మర్ధినిదేవిఅలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్న తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు.వేద పండితుల ఆశీర్వచనం అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను వారికి అందించారు.
అంతకముందు చమర్తి జగన్ మోహన్ రాజు గారికి మంగళ వాయిద్యాల మధ్య ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.
ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు,మాజీ జెడ్పిటిసి సభ్యులు ఉప్పు రామచంద్ర, ఆలయ కమిటీ సభ్యులు పట్టెం శంకర, నల్లమారి వెంకటేశ్వర్లు,ఇంకావెంకటరమణ,లక్ష్మీప్రహల్లాద్,లక్ష్మీనారాయణ,కిషోర్‌బాబు, సురేష్,బోయపాలెం వార్డు అధ్యక్షులు తేజాలఆనంద్,సర్పంచ్‌కోటయ్యనాయుడు,శేషారెడ్డి, విజయకుమార్‌నాయుడు,డాక్టర్‌రామారావు,హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.












Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram